**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:233 | శనివారం మార్చి 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మరోమారు పెరిగిన బంగారం ధరలు

**పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల**


**లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు**



మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు

## ముగిసిన రంజాన్ ఉపవాసాలు

**నేడు పవిత్ర రంజాన్ పండగ**




పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు. ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఆత్మ పరిశీలనకు, స్వీయ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇలా నెల రోజుల ఉపవాసాల అనంతరం నెలవంక కనిపించిన తర్వాత ఈద్ అల్ ఫితర్ అంటే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది.

2లో..



## రాష్ట్రంలో ఎల్‌పిజి సమస్య రాకుండా చూడాలి

**ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి: చంద్రబాబు**





రాష్ట్రంలో ఎల్పీజీ సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పీఎన్‌జీ, ఈవీ, ఇతర మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్లోబల్ సప్లయ్ చైన్ దెబ్బతినక ముందే అప్రమత్తం కావాలని ఆదేశించారు. ఎల్పీజీ సరఫరాలో విద్యా సంస్థలు, ఆలయాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎల్పీజీ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. పెట్రోల్, డీజిల్, ఎరువులకు లోటు రాకుండా కేంద్రంతో మాట్లాడాలన్నారు.మరోవైపు అకాల వర్షాలతో పంట నష్టంపై కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలు తెలుసుకున్నారు. 12 జిల్లాల్లో మొక్కజొన్న, వరి, మినపకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. దీని విలువ దాదాపు రూ.40 కోట్లుగా ఉంటుందని అన్నారు. 9 జిల్లాల్లో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, బత్తాయి, నిమ్మకు నష్టం వాటిల్లిందని, దీని విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేసినట్లు చెప్పారు.

## శ్రీవారికి 20 లక్షల విరాళం అందచేత



2లో..

## రానున్న 24 గంటల్లో ఏపీలోని పలు జిల్లాల్లో వర్షాలు



## అమెరికా ఎఫ్-35ని ఢీకొట్టామిలా..


**వీడియో రిలీజ్ చేసిన ఇరాన్**



2లో..

## గోదావరిలో ఐదుగురు గల్లంతు

**ఇద్దరి మృతదేహాలు లభ్యం**
**మిగిలిన ముగ్గురి కోసం గాలింపు**



2లో..

## అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

- దెబ్బతిన్న పలు రకాల పంటలు
- భారీగా నష్టపోయామని ఆందోళన
- రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు



2లో..

## మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారం.. సుప్రీం కోర్టుకు యాజమాన్యాలు

దిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాలల యాజమాన్యాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28తో కౌన్సెలింగ్ ముగిసిందని, అప్పటికి ఏపీలో 246, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరఫు న్యాయవాదులు తీసుకొచ్చారు. పేజి 2లో ▶



# కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు

- షడ్రుచులు,తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాల నిదర్శనమే ఉగాది





**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 20 మార్చి**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున శ్రీ పరా భవనామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండగలయొక్క ప్రాముఖ్యతను,సంస్కృతి, సంప్రదాయ విలువలను పిల్లలకు తెలియజేయడం కోసం, ఉగాది పండగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ, అరు రుచులతో ఉగాది పచ్చడిని విద్యార్థుల ముందు తయారుచేసి పచ్చడి ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు ఉగాది పచ్చడి, భక్షాలు మరియు పులిహోర పెట్టించారు.

పండుగల విశిష్టలను తెలియజేస్తూ,ఇలాంటి వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ పిల్లలు పాఠశాలకు రావడానికి ఆసక్తిని పెంచుతున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ జి.స్రవంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దబ్బెట రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం, ఎస్.కుమారి, వి.వి స్పందన, అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పెద ప్రజలకు వరం

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్ పల్లి తండాలో శుక్రవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఇల్లు ను ప్రారంభించారు. ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన సంవత్సర ఉగాది సందర్భంగా కొత్త ఇంట్లో జీవితన్ని ప్రారంభిస్తున్నామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కేశవులు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. నూతన లబ్ధిదారులు జటావత్ బుజ్జి దంపతులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు రాగ్య నాయక్, శ్రీను నాయక్, హర్యానాయక్, గోపాల్, రాజు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 20**



కోనరావుపేట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక జమదగ్ని కళ్యాణ మహోత్సవ సందర్భంగా ముహూర్తం చేయడం జరిగింది ఇందులో గౌడ సంఘం ప్రెసిడెంట్ నేరెళ్ల నారాయణ గౌడ్ ఉపాధ్యక్షులు అబ్బ సాని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బైండ్ల పోచమ్మల పంబాల పూజార్లు సమక్షంలో రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం జరుగుటకు తీర్మానించడం జరిగింది ఇందులో భాగంగా వచ్చేనెల 19 తారీకు నుంచి 21 తారీకు వరకు జరగనుంది ఇందులో గ్రామస్తులు మరియు గ్రామ సర్పంచ్ పాలకవర్గం అందరూ పాల్గొని అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు జరగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మరియు యూత్ నాయకులు

## అమెరికా ఎఫ్-35ని

# ఢీకొట్టామిలా..

మొదటిపేజీ తరువాయి

ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా కీలక యుద్ధ విమానాలను కోల్పోతోంది. తాజాగా ఎఫ్-35 యుద్ధ విమానాన్ని (ఖీ-35 ఖీఅస్త్రప్త్రవతీ జీవ్) ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థ అడ్డుకోవడంతో.. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరంలో అత్యవసరంగా దిగాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఇరాన్ ప్రకటన విడుదల చేసింది. "మా గగనతల రక్షణ వ్యవస్థ అర్ధరాత్రి దాటిన తర్వాత యూఎస్ సైన్యానికి చెందిన ఎఫ్-35 యుద్ధ విమానాన్ని దెబ్బతీసింది. అది ఏ స్థాయిలో దెబ్బతిన్నదనే దానిపై దర్యాప్తు చేస్తున్నాం. అది పూర్తిగా ధ్వంసం కావడానికే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి" అని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ (×=+జ) వెల్లడించింది. అలాగే గాలిలో విమానాన్ని ఒక క్షిపణి ఢీకొడుతున్నట్టుగా ఉన్న వీడియోను రిలీజ్ చేసింది.

మరోవైపు ఇదే ఘటనపై యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ స్పందించారు. ఇరాన్ యుద్ధంలో (×తీుఅ) భాగమైన ఫైటర్ జెట్ ఒకటి అత్యవసరంగా ల్యాండ్ అయిందని చెప్పారు. అది సురక్షితంగా దిగిందని, ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని చెప్పారు.

ఎఫ్-35ని క్షిపణుల వంటివి తాకి ఇలా ఎమర్జెన్సీ ల్యాండ్ అవడం ఇదే తొలిసారి. ఈ ఫైటర్ జెట్ విలువ వందల కోట్లలోనే ఉంటుంది. దీని కనీస విలువ రూ.82.5 మిలియన్ డాలర్లు (రూ.769 కోట్లకు పైగానే)గా ఉంది.

# గోదావరిలో ఐదుగురు గల్లంతు

మొదటిపేజీ తరువాయి

భద్రాచలం,మార్చి 20 (ఆర్ఎన్ఎ): గోదావరి నదిలో స్నానానికి వెళ్లినవారిలో ఐదుగురు యువకులు గల్లంతుకాగా.. వారిలో ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మిగతా ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సరిహద్దు ప్రాంతం కూనవరంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు కూనవరం రోడ్డులోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు దిగారు. నది లోతు తెలియకపోవడంతో ప్రమాదవశాత్తూ వారిలో ఐదుగురు యువకులు గల్లంతవగా, మిగిలిన ఇద్దరు ఒడ్డుకు చేరుకొన్నారు. గమనించిన స్థానికులు వారికోసం బోట్లపై వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా.. చారుగుండ్ల శ్రీకర్ (భద్రాచలం), పొడిచేటి అభిరామ్ (భద్రాచలం) మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో ముగ్గురు గోక తేజ (ఉయ్యూరు), నవదీప్ (ఉయ్యూరు), పాశం సతీష్ కుమార్ (మదనపల్లి) కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. గోదావరి ఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. భవిష్యత్‌లో గోదావరి పరివాహక ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు.

# శ్రీవారికి 20 లక్షల విరాళం అందచేత

మొదటిపేజీ తరువాయి

తితిదే ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం అందింది. తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు కుమారుడు అరణి మదన్ మోహన్ తమ జేఎంసీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున తితిదే శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలను విరాళంగా అందించారు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన ముత్తా గౌతమ్ దంపతులు తితిదే శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలను విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే ఈవో ముద్దాడ రవిచంద్రకు విరాళం డీడీలను అందజేశారు.

# మెడికల్ సీట్ల భర్తీ వ్యవహారం.. సుప్రీం కోర్టుకు యాజమాన్యాలు

మొదటిపేజీ తరువాయి

కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ, గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని కోర్టుకు వివరించారు.గడువు పెంచాలని ఫిబ్రవరి 28కి ముందే.. జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేయగా.. ఎలాంటి సమాధానం రాలేదని కోర్టుకు న్యాయవాదులు వివరించారు. ఇదే పరిస్థితి తలెత్తితే.. కర్ణాటక, మహారాష్ట్రల్లో గడువు పెంచారని చెబుతూ.. సంబంధిత ఉత్తర్వులను కోర్టు ముందుంచారు. వైద్య విద్య కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ఎన్ఎంసీకి ఆదేశిస్తూ.. తదుపరి విచారణను సర్వోన్నత న్యాయస్థానం మార్చి 23(సోమవారం)కి వాయిదా వేసింది.

## రానున్న 24 గంటల్లో ఏపీలోని పలు

# జిల్లాల్లో వర్షాలు

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: పశ్చిమ బంగాళాఖాతం సమీప ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. రానున్న 24 గంటల్లో ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోని కొన్ని జిల్లాల్లో జల్లులు పడే అవకాశముంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి గాలులు వీచే అవకాశం ఉన్నట్లు విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు చెప్పారు. గంగా పరివాహక ప్రాంతంలోని బెంగాల్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోనూ ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు చెప్పారు.

# ముగిసిన రంజాన్ ఉపవాసాలు

మొదటిపేజీ తరువాయి

ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.

# సారపాక మేజర్ పంచాయతీలో కార్మికుల వెట్టి చాకిరి : బత్తుల వెంకటేశ్వర్లు.



**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 20.**

సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్మికులు రోజు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వెట్టి చాకిరి పంచాయతీ కార్మికులు చేస్తున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎంతటి కష్టమైనా ఎంత ప్రమాదమైన ఆ కార్మికులు డ్రైనేజీలో ఇరుక్కుపోయిన చెత్త గాని చనిపోయిన కుక్కలు గాని పిల్లులు ఇతర జంతువులు ఎటువంటి దుర్వాసన వచ్చిన కానీ తట్టుకొని ఆ డ్రైనేజీలు క్లీనింగ్ చేస్తున్న పంచాయతీ కార్మికులు పాములు తేళ్లు కాటేస్తే ఏంటి కార్మికుల పరిస్థితి వారి పేరు మీద ఎటువంటి బీమా ఇన్సూరెన్స్ లేవు,కానీ వారి వేతనం కేవలం రోజుకి 350 బయట పనికి పోయిన కార్మికులకి 800 నుండి 700 రూపాయలు రోజు వారి కూలి ఇస్తున్నారు పంచాయతీ కార్మికులకు వారికి ఏదైనా రోగాలు వస్తే ఆస్పత్రికి సరిపోవు ఇంత దారుణమైన పరిస్థితి. సారపాక మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు 18 వేల రూపాయలు ఇస్తామని ఆనాడు సమ్మె చేస్తుంటే వారి దగ్గరకు వచ్చి హామీ ఇచ్చారు కానీ అధికారం లోకి వచ్చాక వారి ఊసే లేదు

రెండు సంవత్సరాలు దాటింది ఎటువంటి పురోగతి పంచాయతీ కార్మికులకు లేదు, కనీసానికి 18000 ఇవ్వాలని చట్టం ఉంది కానీ దాని ఉల్లంఘిస్తూ రోజుకి 350 కూలి ఇస్తున్నారు వారికి ఈ ఎస్ఐ, బీమా భద్రత లేదు వారి రెక్కలు ముక్కలు చేసి అనారోగ్యానికి గురైతే ఇంట్లో పండుకోవాల్సిందే కార్మికులకు క్యాన్సర్ వచ్చి చాలామంది చనిపోయారు. పంచాయతీ కార్మికులు ఇలాంటి పరిస్థితులలో కనీసం వేతనం ఐటిసి పిఎస్పీడీ నుంచి వస్తున్న నిధులు నుండి ఇవ్వాల్సిన అవసరం ఉందని

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య కాష్యపి రెడ్డి జన్మదిన వేడుకలు

- జై జవాన్ కాలనీ ఎంపీపీఎస్ స్కూల్‌లో 'పీఎంఆర్' సేవా దృక్పథం
- విద్యార్థులకు ఉచితంగా నీటి సీసాల పంపిణీ

**కీ.శే. పజ్జూరి మణిపాల్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యం**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 20**



మల్కాజిగిరి ఏఎస్‌రావు నగర్, డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి కుమార్తె పజ్జూరి కాష్యపి రెడ్డి జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థుల మధ్య సాదాసీదాగా, సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.ఆడంబరాలకు దూరంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ వేడుకలు జరపడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీఎంఆర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన నీటి సీసాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పావని మణిపాల్ రెడ్డి తన కుమార్తె కాష్యపి రెడ్డితో కలిసి విద్యార్థులకు వాటిని అందజేశారు.ఈసందర్భంగా పావని మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ, తన కుమార్తె పుట్టినరోజును ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.పీఎంఆర్ ప్రతినిధులు మాట్లాడుతూ, దివంగత నేత పజ్జూరి మణిపాల్ రెడ్డి ఎల్లప్పుడూ పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేశారని గుర్తుచేసి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు,ఉపాధ్యాయులు కాష్యపి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పీఎంఆర్ సేవా సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధికి పజ్జూరి కుటుంబం అందిస్తున్న సహకారం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

**చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్**

**వెల్దండ, మార్చి, 21(జనసముద్రం న్యూస్)**

రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి నిబద్ధతతోని ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక విలువలను చాటుకున్నారని చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసు పేర్కొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దండ మండల ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు,శాంతి సోహర్దత సహనం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఈ పవిత్ర రంజాన్ పండగ సమాజంలో ఐక్యతను మరింత బలపరచాలని ఆకాంక్షించారు,అల్లాహ్ కృపతో వెల్దండ మండల లోని ప్రతి ముస్లిం సోదర సోదరీమణుల ఇళ్లల్లో సుఖశాంతులు నెలకొని అందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ కోరుకున్నారు.

# త్రైత సిద్ధాంత యుగాది తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

•క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

•ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి

ఎల్కతుర్తి, మార్చి 20(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు, ధూపదీప నైవేద్య సంఘం, ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి శాఖ మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ.. శ్రీ పరాభవ నామ సంవత్సర నూతన తెలుగు క్యాలెండర్‌ను హుస్నాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు అని చెప్పారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు 1978లో శ్రీ కాలయుక్తి నామ సంవత్సరంలో ప్రబోధాశ్రమాన్ని స్థాపించినప్పటి నుండి "త్రైత శకము" ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుత శ్రీ పరాభవ నామ సంవత్సరంతో త్రైత శకము-48వ సంవత్సరంలోకి ప్రవేశించిందని చెప్పారు.యోగీశ్వరులు సమాజానికి శాస్త్రబద్ధమైన ఆత్మజ్ఞానాన్ని అందించేందుకు "త్రైత సిద్ధాంతం"ను ప్రతిపాదించి ప్రచారం చేసినట్లు పేర్కొన్నారు. భారతదేశంలో ఉన్న అద్వైతం, విశిష్టాద్వైతం, ద్వైతం సిద్ధాంతాలకంటే



భిన్నంగా, పరమాత్మ, ఆత్మ, జీవాత్మ అనే మూడు ఆత్మలపై ఆధారపడి ఉన్న త్రైత సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారని వివరించారు.యోగీశ్వరులు రచించిన "త్రైత సిద్ధాంత భగవద్గీత" గ్రంథం శ్రీకృష్ణుని నిజ భావాన్ని వివరిస్తూ విశిష్ట స్థానం సంపాదించిందని చెప్పారు.భగవద్గీతతో పాటు ఇతర దైవగ్రంథాలలోని జ్ఞానం ఏకరూపమైందని, ప్రజలు కులమతాలకు అతీతంగా దైవగ్రంథాలను అధ్యయనం చేయాలని ఆయన బోధించినట్లు తెలిపారు.బ్రహ్మ, కర్మ, భక్తి యోగాలపై వివరణలతో పాటు, ఆధ్యాత్మిక రహస్యాలను వెల్లడించే 100కు పైగా గ్రంథాలు, 200కు పైగా ప్రవచనాలను యోగీశ్వరులు సమాజానికి అందించారని చెప్పారు. "తెలుగు భాష దైవ భాష" అని ప్రకటిస్తూ, తెలుగు భాష గొప్పతనాన్ని చాటేందుకు ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక రంగంలో 100కు పైగా గ్రంథాలను రచించిన ఏకైక వ్యక్తిగా యోగీశ్వరులను గుర్తిస్తూ, ఆయన నిర్మించిన ప్రబోధాశ్రమం మరియు సేవలను "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్"లో నమోదు చేసి సత్కరించినట్లు తెలిపారు.మన పండుగలు గ్రంథం ద్వారా యుగాది పండుగ విశిష్టతను వివరించిన యోగీశ్వరులు, యుగాది నుండి ప్రకృతి, గ్రహాల ప్రభావం, మనిషి జీవనంలో మార్పులు సంభవిస్తాయని తెలిపారు.తెలుగు మాసాలు,తిథులతో కూడిన కాలసూచికను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సరళమైన తెలుగు భాషలో రూపొందించిన ఈ క్యాలెండర్ ప్రతి ఒక్కరికీ పి ఉంటుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఏలిగేటి ఇంద్ర సేన రెడ్డి, ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, పీసీసీ మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, బావుపేట గ్రామ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లెపోగు రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్, యూత్ మండల అధ్యక్షులు, అంబాల శ్రీకాంత్, మార్కెట్ డైరెక్టర్స్ బచ్చు బాపు రావు, గోడిశాల రాజయ్య, బండి సుధాకర్, ముష్కె శ్రీనివాస్,పెండ్యాల భాస్కర్, రాజేష్ భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అణగారిన వర్గాలకు నయవంచన

•ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు

ఎల్కతుర్తి, మార్చి 20 (జనసముద్రం)



రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వం నయవంచన చేసిందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు విమర్శించారు.ఎల్కతుర్తి మండల కేంద్రంలో విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ..పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం సాధనకు కీలకమైన విద్య, వైద్య రంగాలకు కనీసం మొత్తం బడ్జెట్‌లో 30 శాతం కేటాయించాల్సి ఉండగా, విద్యారంగానికి కేవలం 8.2 శాతం, వైద్య రంగానికి 4.2 శాతం మాత్రమేకేటాయించడం అత్యంత దురదృష్ట కరమన్నారు.ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలహీనపరుస్తూ కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన ఆరోపించారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, బీసీ వర్గాలకు మొండి చేయి చూపిందని అన్నారు.ఈ బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖలకు కూడా నామమాత్రపు కేటాయింపులే చేశారని, పశు సంవర్ధక శాఖకు ప్రతి సంవత్సరం కోతలు విధించడం వల్ల పాడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని పేర్కొన్నారు.రైతు కూలీలు, సన్నకారు రైతులకు అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం విస్మరించిందని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి, నిరుపేదలకు పౌష్టికాహారం అందించే ఆహార భద్రత పథకాలకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం విచారకరమని తెలిపారు.ప్రతి సంవత్సరం బలహీన వర్గాల అభివృద్ధి పేరుతో కేటాయించిన నిధులు సరైన విధంగా వినియోగం కాకుండా పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం కాకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలని బొంకూరి రాజు డిమాండ్ చేశారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

•సూరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

ఎల్కతుర్తి, మార్చి 20 (జనసముద్రం)

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలవికాస సమితి ఆధ్వర్యంలో "ప్రపంచ నీటి దినోత్సవం" కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాష బోయిన నీల, ఉపసర్పంచ్ మేకల బాబు, మాజీ సర్పంచ్ తక్కళ్లపెల్లి సంపత్ రావు (కబడ్డీ క్రీడాకారుడు) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కొంరయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు నీటి విలువ, దాని సంరక్షణ అవసరం, మంచి ప్రవర్తన మరియు సమాజంలో బాధ్యతతో జీవించే విధానంపై



అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే సద్గుణాలు అలవాటు చేసుకోవాలని, నిజాయితీ, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటి విలువలు భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చి దిద్దుతాయని అన్నారు.పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ బాలవికాస సమితి ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సామాజిక చైతన్యం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.టీచర్లు నీటి ప్రాముఖ్యతను కథలు, ఉదాహరణల ద్వారా విద్యార్థులకు వివరించగా, విద్యార్థులు ప్రసంగాలు, పాటలు, నాటికల ద్వారా నీటి విలువలను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాలవికాస సమితి కోఆర్డినేటర్లు బరిగల రమ, అలువాల శోభ, గుర్రం మహేశ్వరి, పుల్లా పద్మ, జనుగాని రమ, మహిళా సంఘాల సభ్యులు సింగనబోయిన ఇంద్ర పాల్గొన్నారు.విద్యార్థుల్లో మంచి అలవాట్లు, నైతిక విలువలు పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది.

# పామ్ ఆయిల్ పరిశ్రమ సందర్శించిన ఎల్కతుర్తి మండల రైతులు





•పాల్గొన్న ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ

ఎల్కతుర్తి మార్చి 20 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన రైతులు పారిశ్రామిక రంగంపై అవగాహన పెంపొందించుకునేందుకు పామ్ ఆయిల్ పరిశ్రమకు పర్యటన చేపట్టారు. మండలంలోని తిమ్మాపూర్, చింతలపల్లి, ఎల్కతుర్తి, దామెర, ఇంద్రనగర్, బావుపేట గ్రామాలకు చెందిన రైతులు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామ్ ఆయిల్ పరిశ్రమను సందర్శించారు. ఈ పర్యటనను ఎల్కతుర్తి వ్యవసాయ అధికారి పున్నం చందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పరిశ్రమలో పామ్ ఆయిల్ తయారీ ప్రక్రియ, యంత్రాల వినియోగం, పంటల ప్రాసెసింగ్ విధానం వంటి అంశాలపై రైతులు అవగాహన పొందారు. రైతులు ఈ పర్యటన ద్వారా పామ్ ఆయిల్ సాగు, మార్కెట్ అవకాశాలు, లాభదాయకతపై వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీతో పాటు రైతులు దూకిరే బిక్షపతి, సుకినే గోపాలరావు, బూసారి వినయ్, కుడుతాడి రమేష్, హింగే శ్రీకాంత్, అంబీర్ చందర్ రావు, మదే రాములు, క్రాంతి కుమార్, మైస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరిచయమే 'ప్రత్యేకత'ను కలిగిస్తుంది.

•తన మాటలతో ఆహ్లాదం, ఆనందాన్ని పంచుతున్న 'కొలె దామోదర్రావు' స్వగ్రామంలో కమిటి హాల్ నిర్మాణానికి రూ.2లక్షల స్థలం వితరణ పాత్రికేయులు, సంఘ సేవకులుగా సేవలందిస్తున్న దామోదం

జన సముద్రం న్యూస్, మార్చి, 20 (భద్రాచలం):

కొంత మంది పరిచయం మనలో ఎంతో కొంత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కానీ మరి కొందరి పరిచయం మనలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపుతుంది. ఈయన మన మిత్రుడే... శ్రేయోభిలాషే అనే విధంగా మన జీవితంలో ఈ వ్యక్తి పరిచయం ఎప్పటికీ ప్రత్యేకంగా ఉండేలా నిలుస్తుందంటే అతిశయోక్తి కాదు. ఆ కోవలోకే వస్తారు 'పాత్రికేయులు, సంఘ సేవకులు 'కొలె దామోదర్రావు'. కేవలం కష్టాలను మాత్రం తాను భరిస్తూ... ఆనందాలను పది మందికి పంచుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్న 'కొలె దామోదర్రావు గురించి జన సముద్రం న్యూస్ ప్రత్యేక కథనం.తన 14 సంవత్సరాల సుదర్ఘీ ప్రస్థానంలో పాత్రికేయులుగా ఎటువంటి మచ్చలేకుండా రాణిస్తున్నారంటే ఆయన మాట, మర్యాద, మంచితనమే. ఎవరైనా మన 'దామన్న' అన్న అని ఆప్యాయంగా పలుకరిస్తూ అక్కున చేర్చుకుంటారు. హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండల వాస్తవ్యులైన 'కొలె దామోదర్రావు, కమలాపూర్తో పాటు భద్రాచలంలోనూ ఎక్కువ సుపరిచితులే. చిత్రపతి శివాజీ అంటే ప్రాణమిచ్చే దామన్న తన స్వగ్రామంలోని దేశరాజ్పల్లిలో సుమారు 2లక్షల రూపాయల విలువైన స్థలాన్ని సైతం ఆరె కుల సంఘం కమిటికి ఇచ్చినారు. చత్రపతి శివాజీ





ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు నిరంతరం కృషి చేస్తుంటారు. పది మందికి సహాయ పడాలనే తాపత్రయం అధికంగా ఉన్న దామన్న కోతులకు అరటి పండ్లు పంపిణి దగ్గరి నుంచి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, మహిళలకు ప్రతి ఏడాది ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం, వృద్ధులకు అన్నదానం చేయడం వంటివి చేస్తుంటారు. నలుగురికి సహాయడంలో ముందు వరుసలో ఉంటారు. భద్రాచలంలో నివాసం ఉండే దామోదర్రావు భద్రాద్రి రామయ్య దర్శనానికి తన స్వస్థలం నుంచి ఎవరు వచ్చినా వారికి దగ్గరుండి రామయ్య దర్శనం చేయించి, పాపి కొండల విహార యాత్రకు సైతం తీసుకెళ్ళి భద్రాచలం, పర్ణశాల, పాపి కొండల విశిష్టతను వారికి తెలియజేస్తుంటారు. మన కష్టాలను ఎవరికీ చెప్పకూడదు.... ఒకరి విషయాల పట్ల మనం తలదూర్చకూడదని చెబుతూ తాను ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక దారిలో నడుస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తుంటారు. మాటల మాంత్రికుడిగా పేరుగాంచిన కొలె దామోదర్రావు తన పలకరింపులతోనే ఎదుటివారిలో ఉన్న బాధను కొంత మేర అయిన దూరం చేసి ఆహ్లాదాన్ని అందిస్తాడంటే అతిశయోక్తి కాదు. 'ప్రతి ఉదయం' అను పత్రికను సొంతంగా నిర్వహిస్తున్న కొలె దామోదర్రావు తెలంగాణ బిసి సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా, ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, శ్రీరామదీక్ష సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా, భద్రగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా విశిష్టమైన సేవలందిస్తూ ఇప్పటికీ నవ యువకునిగా పరుగులు. పెడుతూ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఉగాది సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీఐ పులి రమేష్

ఎల్కతుర్తి మార్చి 20 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని ఎల్కతుర్తి, వంగర, భీమదేవరపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని ప్రజలకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ ఉగాది పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో గురువారం జరిగే ఫకీర్షవాలి గుట్ట జాతరకు వచ్చే భక్తులకు కూడా ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. పరాభవ నామ సంవత్సర ఉగాది ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆయన ఆకాంక్షించారు.ప్రజలు ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో కుటుంబ సమేతంగా జరుపుకుంటూ సుఖసంతోషాలతో ఉండాలని సూచించారు. అలాగే పోలీస్ మిత్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పోలీస్ సిబ్బంది



ప్రజలతో సత్సంబంధాలు కలిగి సేవాభావంతో విధులు నిర్వహించాలని కోరారు.

ప్రజలు కూడా పోలీస్ శాఖపై నమ్మకం ఉంచి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తన పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల సిబ్బందికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, పోలీస్-ప్రజల మధ్య మంచి అవగాహన పెంపొందాలని సీఐ పులి రమేష్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజా

వెల్దండ,మార్చి,21(జనసముద్రం న్యూస్)



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా వెల్దండ కేంద్రానికి చెందిన గోరటి నాగమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇండ్లు లేని నిరుపేదల పాలిట ఒక గొప్ప వరం అని అన్నారు. కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, శేఖర్, నాయకులు కొయ్యల పుల్లయ్య, పురుషోత్తం చారి, ఆనంద్, శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్, కొండల్,తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలపై ఆనందం వ్యక్తం చేసిన యం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు.

**•ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు -- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:





రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల విడుదల రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకున్న కీలక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు.రైతు భరోసా నిధులు విడుదల కార్యక్రమాన్ని అధికారికంగా ఆదివారం చేపట్టనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మణుగూరు రైతు వేదిక నందు రైతుల సమక్షంలో పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఆహ్వానించామని ప్రస్తుతం ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న కారణంగా ఆదివారం హాజరయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని తెలిపారు. రైతులతో ముఖాముఖి ఉంటుందని రైతులందరూ హాజరుకావాలని తెలిపారు .రైతులతో నిర్వహించనున్న కార్యక్రమంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు ఒక ఎకరం వరకు రైతు భరోసా నిధులు విడుదల కానున్నాయని తెలిపారు. విడతలవారీగా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం జరుగుతోందని చెప్పారు.

కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు కూడా పాల్గొననున్నారు. ఏడీఏ తాతారావు మాట్లాడుతూ, రైతులు మరియు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని దీనిని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొంటూ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు రైతులు సహకరించాలని కోరారు.

# ఎస్సీలకే మండల అధ్యక్ష పదవి ఇవ్వాలి

**•ముదిగొండ రమేష్ డిమాండ్**

వెల్దండ,మార్చి,21(జనసముద్రం న్యూస్)



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని దళిత వర్గ (ఎస్సీ) నాయకులకే ఇవ్వాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా దళిత వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా,పార్టీ అభ్యున్నతిలో ఎంతో క్రియాశీల పాత్ర పోషించి అధికారంలోకి రావడానికి సామాన్య కార్యకర్తలుగా పటిష్టంగా పనిచేసిన నాయకులను గుర్తించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని కేటాయించాలని ఆయన కోరారు,ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిలో ఏ దళిత వర్గ నాయకులకు నాయకత్వ పదవుల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించకుండా,గుర్తించకుండా కేవలం సేవకుల పాత్రకు,ఓటు బ్యాంక్ రాజకీయంగానే చూడడం ఆవేదన కలిగిస్తుందని ఆయన తెలిపారు. మండల అధ్యక్ష పదవి ఎస్సీ వర్గానికి కేటాయిస్తే,అది సామాజిక న్యాయం దిశగా ఒక కీలక నిర్ణయం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది పార్టీకి మరింత బలం చేకూర్చడమే కాకుండా, గ్రామీణ స్థాయిలో పార్టీ పట్టు పెరగడానికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఇకపోతే, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు స్పందించి ఎస్సీ వర్గాల అభిప్రాయాలకు అనుగుణంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దళిత వర్గానికి ఇప్పించేలా తగిన నిర్ణయం తీసుకోవాలని ముదిగొండ రమేష్ కోరారు.

# ముస్లిం సోదరులకు ఈద్ కా తోఫా పంపిణీ

జనసముద్రం న్యూస్ / మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ప్రతినిధి:



ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్కేసర్ డివిజన్ నారాయణ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈద్ కా తోఫా రంజాన్ కానుకలను పంపిణీ చేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్,ఘట్కేసర్ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన కుటుంబాలకు రంజాన్ కానుకలను తోటకూర వజ్రేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల సారాంశం పరస్పర సహకారం,సామరస్యం,సోదరభావమని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ద్వారా పేద మరియు అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికత,నియమ నిష్ఠలకు ప్రతీక అని,ఈ పవిత్ర సందర్భంగా ప్రతి కుటుంబం ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల్ యాదవ్,మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండలంలో అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

వెల్దండ,మార్చి,21(జనసముద్రం న్యూస్)



మండల పరిధిలో చౌకనపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సాగు చేస్తున్న మునగ తోటను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం పరిశీలించారు. తోట నిర్వహణ, మొక్కల పెరుగుదల, నీటి వినియోగం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి, రైతులకు మరింత సాంకేతిక మార్గదర్శకత అందించాలని అధికారులకు సూచించారు,అనంతరం బొల్లంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన క్యాటిల్ షెడ్‌ను సందర్శించి, పశుసంవర్ధక కార్యకలాపాలకు ఇది ఉపయోగకరంగా ఉండేలా నిర్వహణపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, పనుల నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

గుండాల గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయమునును పరిశీలించారు,ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పనుల్లో పారదర్శకత, నాణ్యత, సమయపాలన పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ, ఎంపీడీవో, ఎంపీవో, ఈసీ, టిఏలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన కార్ రిలీజ్ కార్యక్రమంలో పాల్గొన్న... ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ .

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :

మణుగూరు మండలం, సాంబాయిగూడెం గ్రామానికి చెందిన.. మణుగూరు సింగరేణి ఏరియా పరిధిలోగల ఓబి కంపెనీలో విధులు నిర్వహిస్తున్న మిత్రుడు ఎండి యాకూబ్ పాషా నూతన టాటా నెక్సన్ కారు రిలీజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ యం చారీ, గుండాల మధు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న... కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి, విద్యానగర్ కాలనీకి చెందిన సమితి సింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు ఉకే కృష్ణవేణి ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, బిరుదురాజుల శ్రీదేవి, మాదాడి రాజేష్, నీలకంఠేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ కూచిపూడి బాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరునాకి నవీన్, టౌన్ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామా శ్రీనివాసరెడ్డి, బొజ్జా త్రిమూర్తులు, భాగం రవి, సుబ్రహ్మణ్యం,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎస్ గణేష్ రెడ్డి, గద్దల ఆదిలక్ష్మి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వేముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# వెంకిర్యాల గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**•---ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాచమల్ల శ్రీనివాసులు,చింతల లక్ష్మీనారాయణ,జిలకపల్లి లక్ష్మీనారాయణ**

జనసముద్రం న్యూస్ /
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో పడమటి సోమవారం వెంకిర్యాల గ్రామాలకు చెందిన ముస్లింలకు బుధవారం సాయంత్రం రాచమల్ల యువసేన సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి అహింస మహమ్మద్ ప్రవక్త బోధనలు నీటి సమాజానికి ఎంతగానో ఉపకారిస్తున్నాయని భక్తిశ్రద్ధలతో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షలో సమాజానికి మంచి మార్గదర్శకమని సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం తమ గ్రామ సాంప్రదాయంగా శుభప్రదంగా భావిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,సర్పంచ్ చింతల లక్ష్మీనారాయణ,ఉపసర్పంచ్ చిలకపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు. దశాబ్దాలుగా తమ గ్రామంలో సాంప్రదాయంగా వస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న తమకెంతో గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ హుస్సేన్,బిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డబ్బీకార్ రాజేశ్వర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు టంగుటూరి గణేష్,యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల కాపరుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ,నాయకులు మెడపు రాజేష్,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు ముస్లిం మైనార్టీలు సోదరులు మౌళి సాహెబ్,ఇబ్రహీం,ఎండి ఖాదర్,ఎండి హాజీ,షేక్ చోటు,అల్తాఫ్,మోసిం,మోయిన్,గ్రామ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టి నాయకులు

జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి మార్చ్ 20



తెలుగు నూతన సంవత్సరము ఉగాది పర్వదినం న మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి స్వగృహంలో ఎల్లారెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెండే శ్రీనివాస్ బండారు బల్ రెడ్డి బుచ్చా గౌడ్ షకీల్ ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు

# వల్బపూర్ గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా అంబాల రాహుల్ ఏకగ్రీవ ఎన్నిక



ఎల్కతుర్తి మార్చి 20 (జనసముద్రం)

హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సూచనలతో వల్బపూర్ గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా అంబాల రాహుల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్బపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో యూత్ సభ్యులు, సీనియర్ నాయకుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అంబాల అనిల్‌తో పాటు యూత్ సభ్యులు రాహుల్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి పాత చట్టాన్ని కొనసాగించాలి

- ఉపాధి కార్మికులు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- చేసిన పనికి కార్మికులకు పే స్లిప్ లు ఇవ్వాలి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి
- ---వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



భువనగిరి:-మోడీ ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల,పేదల పోట్ట గోట్టడానికి తీసుకువచ్చిన విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికులు పనిచేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల పని ప్రదేశాన్ని జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్యతో కలిసి సందర్శించడం జరిగింది.అనంతరం వారి సమస్యలను తెలుసుకున్న తర్వాత వారిని ఉద్దేశించి నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు రెండు పూటల బువ్వ పెడుతు,ఆర్థికంగా ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని విమర్శించారు.అధికారం చేపట్టిన ఈ 11 సంవత్సరాల నుండి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి ఉపాధి హామీ కార్మికులను అనేక ఇబ్బందులు పెట్టారని అన్నారు.పని ప్రదేశాల్లో తాగడానికి నీళ్లు ఇవ్వకుండా,నిలువ నీడ లేకుండా,వారం వారం చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా,పనిచేస్తున్నప్పుడు ఫోటోలు దిగి పెట్టాలని వేధించారని వేధిస్తున్నారని అన్నారు.ఇప్పుడేమో అసలు ఉపాధి హామీ చట్టం లేకుండా జి రామ్ జి చట్టం తెచ్చి ఉపాధి హామీ కార్మికుల హక్కులను కూడా కాలరాసారని అన్నారు.100% నిధులనుండి కేంద్రం తప్పుకొని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 40 శాతం నిధులు ఖర్చు చేయాలని పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని ఈ కుట్రలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ నాలుగు నెలలకు పైగా కార్మికులకు చేసిన పనికి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాలు ఏ విధంగా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.జాబు కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వము ఎందుకు నూతన జాబు కార్డులు ఇవ్వడం లేదని అన్నారు.అనేకమంది పని లేక జాబు కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని,నూతన జాబు కార్డులు ఇవ్వాలని,జి రామ్ జి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా పాత చట్టాన్ని అమలు చేసే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి,ఉపాధి కూలీలు బోమ్మారపు లావణ్య,శిరిష,లక్ష్మి,స్వాతి,సంగీత,ధనలక్ష్మి,క్రిష్ణ,రాం పల్లిశ్రీలత,లావణ్య,మమత,పల్లెపాటి శోభారాణి,లక్ష్మి,ర్యాకల లావణ్య,వరిగంటి రమాదేవి,లక్ష్మి,లావణ్య,గుండ్లపల్లి జ్యోతి,బీటుకూరు నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజేన్సీని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



అమనగల్ పట్టణంలో శ్రీ లక్ష్మి గ్యాస్ ఏజెన్సీని తనిఖీగా చేసిన అమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ పత్య నాయక్.వంట గ్యాస్ ఇబ్బంది ఏమీ లేదని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పత్య నాయక్ చెప్పడం జరిగింది. అదే విధంగా ప్రజలకు ఇబ్బంది రాకుండా ఇంతకుముందు ఏ విధంగా సరఫరా ఇప్పుడు అదె విధంగా సరఫరా చేయాలని ఏజెన్సీ వారికి సూచించడం జరిగింది వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు జగన్ మున్సిపాలిటి పార్టీ అధ్యక్షులు మానయ్య .తదితరులు పాల్గోన్నారు.

# డిప్యూటీ స్పీకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:**



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామ్ చందర్ నాయక్ ని మరియు ప్రభుత్వ చీఫ్ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్యని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్,యువజన సంఘల నాయకులు గాండ్ల రవి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరిగే పోచయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం -- పొన్నం అనూప్

**ఎల్కతుర్తి, మార్చి 20 (జనసముద్రం)**





పేదింటి ఆడపడుచుల గృహ కలలను నిజం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొన్నం అనూప్ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో అర్హులైన పేదలందరికీ "ఇందిరమ్మ ఇళ్లు" పథకం ద్వారా గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.శుక్రవారం ఎల్కతుర్తి, దండేపల్లి, గోపాల్పూర్ గ్రామాల్లో పర్యటించిన పొన్నం అనూప్, ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు టేకుమట్ల సమ్మయ్యకు నూతన గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందోత్సాహాల మధ్య ఆయనను శాలువాతో సన్మానించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వేగవంతం చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మండలంలో మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్లతో తమ జీవితాల్లో పెద్ద మార్పు వచ్చిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజి, మార్కెట్ డైరెక్టర్ గోడిశాల రాజయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కీ), కాంగ్రెస్ నాయకులు బొల్లెపోగు రమేష్ బాబు, పాక రమేష్, గొడిశాల అర్జున్ గౌడ్, కోరె పున్నం, వార్డ్ మెంబర్ శనిగరం సాహూ, కడారి సురేందర్, గూడెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సత్తా చాటిన రాధిక స్కూల్ విద్యార్థి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 20.**




2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో రాధిక కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన గనగాని జస్వంత్ గౌడ్ 90 మార్కులు సాధించి నవోదయ పాఠశాలలో సీటును సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపింది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలలో సిబిఎస్ఈ తరహాలో బోధన అందించడం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పోటీ తత్వం పెంపొందించుకోవడం ద్వారా కాంపిటీటివ్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

ఈ విజయం సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ అండ్ డైరెక్టర్ సిహెచ్ జయసింహారెడ్డి, డైరెక్టర్ సంపత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ టీచర్ హిమబిందు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 21**



మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు వారి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో పాల్గొని ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,"ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేసే నాయకుడు ఈటెల రాజేందర్ . బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతూ వారి ఆశలకి దీపస్తంభంలా నిలుస్తున్నారు,అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ భారతదేశ ప్రగతికి తన వంతు పాత్రను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు.ఆయన సేవా భావం, నాయకత్వం యువతకు స్ఫూర్తి. ఆయనకు ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంచి మహేందర్ యాదవ్, ప్రీతం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , మల్లేష్,వరలక్ష్మి, సులోచన, నియోజకవర్గంలోని సీనియర్ బిజెపి నాయకులు యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్న కుటుంబానికి చేయూత... మానవసేవే మాధవసేవ గ్రూప్ ఆదర్శం





**మల్కాజిగిరి20 మార్చ్ , జనసముద్రం న్యూస్ :**

సమాజంలో ఇంకా మానవత్వం జీవించి ఉందని "మానవసేవే మాధవసేవ" గ్రూప్ సభ్యులు మరోసారి చాటి చెప్పారు. తీవ్ర కష్టాల్లో ఉన్న ఓ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు.

పాలకుర్తి జిల్లా పెద్దపల్లి మండలం పుట్లూరు గ్రామానికి చెందిన పడాల సత్యం ఇటీవల లారీ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒక కాలును కోల్పోయాడు. మరో కాలు కూడా తీవ్రంగా దెబ్బతినడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఇదే సమయంలో ఆయన భార్య సునీత క్యాన్సర్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటం కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసింది.ఈ విషయం తెలిసిన సత్యనారాయణ, మల్కాజిగిరిలోని గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన గ్రూప్ సభ్యులు సహాయం కోసం ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించారు.

శుక్రవారం గ్రూప్ సభ్యులు కృష్ణ, అనిత, చిరంజీవి, అహ్మద్ అలీ ఖాన్, రిషికుమార్, పూర్ణరావు, అరుణ్ సింగ్ తదితరులు సేకరించిన రూ.10,000ను గౌతమ్ నగర్‌లోని వివేకానంద విగ్రహం వద్ద సత్యం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు కూడా పాల్గొని గ్రూప్ సభ్యుల సేవలను అభినందించారు. సహాయం అందించినందుకు బాధితురాలు సునీత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మియాపూర్ క్రికెట్ అసోసియేషన్ టోర్నమెంట్ సీజన్ వన్ ప్రారంభించిన వి. జగదీశ్వర్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 21**



శేర్లింగంపల్లి మియాపూర్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సీసన్-1 ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని "టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్" వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించటం జరిగింది. ప్రారంభోత్సవం తదుపరి యువతతో కలిసి క్రికెట్ అడి, టోర్నమెంట్ లో పాల్గొన "టీం సభ్యులు" అందరికి అభినందనలు తెలిపారు.అనంతరం "శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది" శుభసందర్భంగా "అల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ వి.జగదీశ్వర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి శ్రీ పరాభవ నామ సంవత్సర(తెలుగు నూతన సంవత్సర ఉగాది) శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కావూరి ప్రసాద్,యలమంచి ఉదయ్ కిరణ్, కట్ల శేఖర్ రెడ్డి,రవి కుమార్, శ్రీనివాసులు,నాగయ్య,సంగమేష్, అగ్ర వాసు, క్యాటరింగ్ వాసు,బాబ్జి మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యగా ఉందని క్లియర్ చేయిస్తున్న యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 21**



కూకట్పల్లి అల్విన్ కాలనీ డివిజన్ ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలో మరియు ఖాజా నగర్ ఈద్గా లో డ్రైనేజీ లైన్ జామ్ అయ్యి సమస్యగా ఉందని కాలనీ ప్రజల సమాచారంతో, శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ మరియు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశాలమేరకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాలనీలో పర్యటించి ఎయిర్ టెక్ యంత్రంతో మరియు వాటర్ వర్క్స్ సిబ్బందితో డ్రైనేజీ లైన్ ను దగ్గరుండి క్లియర్ చేయించి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లేష్, కైసర్, ఖలీమ్, రసూల్, సూపర్వైజర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఐ హెచ్ హెచ్ ఎల్ మరుగుదొడ్డి నిర్మాణ పనులకు శ్రీకారం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 20.**




పినపాక పంచాయతీ కార్యాలయంలో ఐ హెచ్ హెచ్ ఎల్ (మరుగుదొడ్డి) నిర్మాణ పనులను సర్పంచ్ అరిగేల అలివేలు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో స్వచ్ఛత, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనందం, ఉప సర్పంచ్ బోడ తిరుపతి, వార్డ్ సభ్యులు రెబ్బల బూబామ్మా, కొమరం కమల, కొమరం కిరణ్, సోంబోయిన ప్రసాద్, బూర దేవి శ్యామల, కాంగ్రెస్ నాయకులు కోడిరెక్కల సాయి, , యువత పాల్గొన్నారు.

# జనగణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

మార్చి 20, 2026:





జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్ లతో కలిసి మండల ప్రణాళిక గణాంక అధికారులు, సాంకేతిక సహాయకులకు జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యాప్ ద్వారా జనగణన చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని, ఈ తరుణంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, ఏప్రిల్ మొదటి వారం నుండి సన్నాహక పనులు జరుగుతాయని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. మండల ప్రణాళిక గణాంక అధికారులు చార్జ్ క్లర్క్ / అసిస్టెంట్ ఛార్జ్ క్లర్క్ లుగా, కంప్యూటర్ ఆపరేటర్లు సాంకేతిక సహాయకులుగా తమకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. శిక్షకులు నేర్పించే అంశాలను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, శిక్షణలో పొందిన అవగాహనతో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యంలో నియామకానికి ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

మార్చి 20, 2026:

భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. వివిధ కేటగిరీలలో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని, అగ్నివీర్ కేటగిరీలలో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న ఞఞఞ.యశీఱఅఱఅఐఋఖుఖుతీఎఎ.అఱఎ.అఱ వెబ్‌సైట్‌లో విడుదల చేయడం జరిగింది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు అయిన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన నివాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి) కేటగిరీలలో నియామకం జరుగుతుంది. అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ 2 కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ఐ.టి.ఐ. , డిప్లొమా, ఎన్.సి.సి. అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం ఆన్ లైన్ లో www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ ద్వారా ఏప్రిల్ 1, 2026 లోగా సమర్పించాలి. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) తాత్కాలికంగా జూన్ 1, 2026 నుండి జూన్ 15, 2026 వరకు నిర్వహించబడుతుంది. అడ్మిట్ కార్డులు అదే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు ఇతర సమాచారం కోసం ఞఞఞ.యశీఱఅఱఅఐఋఖుఖుతీఎఎ.అఱఎ.అఱ వెబ్‌సైట్ లో సంప్రదించవచ్చు. తమ నమోదు చేసిన ఈ-మెయిల్ ఐడీలను చెక్ చేయాలి. మరిన్ని వివరాల కోసం సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్‌ను 040-27740059 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. నియామక ప్రక్రియ పూర్తిగా ఆటోమేటెడ్, నిష్పక్షపాత, పారదర్శకంగా జరుగుతుంది. ఎవరైనా మధ్యవర్తులు/ మోసగాళ్లు ఉద్యోగం కల్పిస్తామని చెప్పినా నమ్మవద్దు. కేవలం కష్టపడి సిద్ధమవడం ద్వారా మాత్రమే మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. మధ్యవర్తులు / ఏజెంట్లకు ఇందులో ఎలాంటి పాత్ర లేదు.

# విద్యాలయ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

మార్చి 20, 2026:





కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో కొనసాగుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటితో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని, పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, మురుగు కాలువల వ్యవస్థ, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ లను సందర్శించి మొక్కలు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ఉపయోగకరమైన చెత్తను వేరుచేసి సెగ్రికేషన్ షెడ్లకు తరలించాలని తెలిపారు. ఈ అంశాల సమర్థవంతమైన నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తూ నాణ్యమైన విద్య బోధన చేయాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి, మధ్యాహ్న భోజనం నాణ్యత, సౌకర్యాల కల్పన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదిగే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీ తీరును పరిశీలించి సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మొహమ్మద్ అబ్దుల్ హై, మండల పంచాయతీ అధికారి, పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

వెల్దండ,మార్చి,21(జనసముద్రం న్యూస్)



తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పేద ముస్లింలకు అందిస్తున్న రంజాన్ కిట్ల ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్వమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, కిష్టాలు, మారేపల్లి మంజుల శ్రీను, శేఖర్, వెంకటేష్, మల్లీశ్వరి రంగనాథం, నాయకులు కొయ్యల పుల్లయ్య, ఈదులపల్లి శీను, తుంగ శీను, మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు అమిద్, రషీద్, కలీం, మన్సూర్, ఖలీల్, తదితర నాయకులు ఉన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు..

## ..హాజరైన ప్రముఖులు..





కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మొహమ్మద్ అఫ్రోజ్ మార్చి 20

మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టియుడబ్ల్యుజే. ఐజెయు ఆద్వర్యంలో రంజన్ సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మక్కా మసీదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, విలేకరులు పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. పట్టణంలో అన్ని మతాల వారు సోదరభావంతో ఉంటారని.ప్రతి పండగను అందరూ కలిసి ఆచరిస్తారని మతాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువాడి కృష్ణారావు, కౌన్సిలర్ లు ఖాజా అజీమ్, గుడికందుల అజయ్, నునుగొండ నరేష్, మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎస్ పిఈయు 1535 సంఘం 28వ వార్షికోత్సవం....

**•విశిష్ట అతిథులుగా స్టేజి 1,స్టేజి 2 సీఈలు రమేష్ బాబు,వెంకట వర్మ హాజరు...**

**•నిరంతరం కార్మికుల పక్షాన 1535 సంఘం కృషి చేస్తుంది..**

**ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు ఎం ఏ వజీర్.**

దామరచర్ల మండలం.మార్చి 20.(జనసముద్రం న్యూస్):






తెలంగాణలో అతిపెద్ద పవర్ స్టేషన్ యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ లో ఈ ఎండాకాలంలో నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్టేజి 1,స్టేజి 2 సీఈలు రమేష్ బాబు,వెంకట వర్మ అన్నారు.టిఎస్ పిఈయు 1535 సంఘం 28వ వార్షికోత్సవ మహాసభ కార్యక్రమాన్ని ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు తుంపూరు విజయ్ అధ్యక్షతన మండలంలోని వీర్లపాలెం యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ సిఈలు రమేష్ బాబు,వెంకట వర్మ లు ఇరువురు హాజరయ్యారు,అనంతరం 1535 సంఘం 28వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు,ఈ సందర్భంగా ఇరువురు సీఈలు మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద విద్యుత్ సంస్థ యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ అని భవిష్యత్తులో సంస్థ అభివృద్ధి కోసం రాష్ట్రానికి నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు,అలాగే ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు ఎంఏ వజీర్,అన్నే శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యుత్ సంస్థలలో కాంట్రాక్టు కార్మికులుగా చేరి ఏడిఈ స్థాయికి వెళ్లానని ప్రతి కార్మికుడు కష్టపడి పని చేసి సంస్థ అభివృద్ధి కోసం కృషి చేసి మంచి పేరు తీసుకురావాలని అన్నారు,టిఎస్ పిఈయు 1535 సంఘం నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షపాతిగా పనిచేస్తుందని ఈ సంఘంలో చేరిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా ఆదరించుకొని సమస్యలను పాలుపంచుకొని పరిష్కారం చేస్తున్నామని అన్నారు,సంఘం అభివృద్ధి కోసం సంస్థ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి ఒకరికొకరు సహకరించుకోవాలని అన్నారు,అనంతరం ఎంఏ వజీర్ ఆధ్వర్యంలో వైటీపీఎస్ సంస్థలో పనిచేస్తున్న 50 మంది మహిళా కార్మికులకు సంఘం సభ్యత్వం అందించి ఆహ్వానించారు,ఇట్టి కార్యక్రమంలో టీఎస్ పిఈయు 1535 సంఘం రాష్ట్ర ప్రధాన నాయకులు రాధాకృష్ణ, పి రాము,పుట్టా నాగేశ్వరరావు,ఎం శ్రీధర్,తుంకూర్,విజయ్ కుమార్,ఖమనుద్దీన్,హుస్సేన్,వెంకటేశ్వర్లు,జటోతు దుబాలాజీ నాయక్,మాలోతు నాగేశ్వరరావు,ఎల్లయ్య,చెందరు నాగరాజు,గోపయ్య,పాతులోతు శ్రీను,కాకటి రాము,హెచ్ రమేష్,భాగం అన్వేష్,నీలం శ్రీనివాస్,నాగరాజు,జి సుధాకర్,సాయి కృష్ణ,మహేష్,రాజేష్,విజయ,సారధి,విజయ,శేఖర్ రెడ్డి,బోరు శ్రీనివాస్ రెడ్డి,ఉషారాణి,అనూష,లక్ష్మీనారాయణ,ప్రభాకర్,ఎండి అంజుమ్,ఎండి సర్వర్ పాషా,పార్వతి,శ్రీనివాస్,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ క్రీడా శిక్షకులు పురస్కారం పొందిన విజయ్ గోగులమూడి



**గన్నవరం,జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం చిన్న ఆవుటపల్లి గ్రామానికి ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయులు, అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు విజయ్ గోగులమూడి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని అందుకున్నారు. నేచర్ సేవా ఫోడేషన్ వారు ప్రతి ఏటా ఉగాది పార్వదినాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారిని గుర్తించి పురస్కారలను ఇస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన క్రీడా రంగంలో విశేష సేవలు అందించిన విజయ్ గోగులమూడి గురించి మాట్లాడుతూ శరీరానికి కష్టం, మనసుకు పట్టుదల, మైదానంలో రక్తాన్ని చెమటగా మార్చే వేళ, దేశ ప్రతిష్టను ఆకాశమంత ఎత్తున నిలిపే వేళ క్రీడలే జీవిత గమ్యంగా విజయ్ ప్రయాణం సాగిందని అన్నారు. ఎంతో మంది మట్టిలో మాణిక్యలైన విద్యార్థినీ, విద్యార్థులను వెలికి తీసి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దిన విజయ్ సత్కారించుకోవటం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్బంగా విజయ్ కుమార్, సుమలత దంపతులను దుస్సాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందచేశారు.
అనంతరం విజయ్, సుమలత దంపతులను వేద పండితులు వేద మంత్రాలతో వేదాశ్రీవాదములు అందచేశారు.

## బంజారా జనుల ఆరాధ్య దైవం..

### సంత్ సేవాలాల్ ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం, మార్చి 20 :**

బంజారా జనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ స్వామి అందించిన ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయమని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల మండల పరిధిలోని రేగులవరం తండా గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ సంతు సేవాలాల్ స్వామి వార్ల ఆలయాలకు నూతన జీవ ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ద్వజస్తంభ ప్రతిష్టకు సాంప్రదాయబద్దంగా క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంజారా సమాజాన్ని సత్యం, ధర్మం,న్యాయం వైపు నడిపించి ఆధ్యాత్మిక చింతనతో జీవనం సాగించాలని సేవాలాల్ స్వామి ప్రబోధించారని వివరించారు. ఆయన చూపిన సత్యమార్గాన్ని అనుసరిస్తే, సమాజంలో శాంతిని నెలకొల్పొవచ్చునని జూలకంటి ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్.. రూ.2.38 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**జనసముద్రం ప్రతినిధి సురేష్ గన్నవరం**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం విజయవాడలోని తన కార్యాలయంలో విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన నడకుదిటి పూర్ణచంద్రరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి మంజూరైన రూ.2,38,244 LOC పత్రాన్ని ఆయన అందజేశారు.
అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం స్పందించి ఇంతటి ఆర్థిక సహాయం అందించడం పట్ల లబ్ధిదారుని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోరంట్ల టైపు విద్యార్థిని సి.హెచ్.పి.వి. నాగ స్వాతి రాష్ట్ర ఫస్ట్ ర్యాంకు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 20**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి ఫిబ్రవరి 2026లో నిర్వహించిన ప్రభుత్వ టైపు రైటింగ్ పరీక్షలో గోరంట్లు కు చెందిన సి.హెచ్.పి.వి. నాగ స్వాతి ఇంగ్లీష్ హయ్యర్ గ్రేడ్ లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది.
ఈ ఫలితాలు 20.03.2026న ప్రకటించబడ్డాయి. ఒమేగా టైపు ఇన్స్టిట్యూట్ – గోరంట్ల నిర్వాహకుడు మరియు ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు ఈ విజయాన్ని ప్రకటించారు. ఎంతో మంది పాల్గొన్న పరీక్షలో తమ విద్యార్థిని రాష్ట్ర ఫస్ట్ ర్యాంకు సాధించడం హర్షణీయమ ని పేర్కొన్నారు.

**స్థాపన విజయాలు:**
ఈ ఇన్స్టిట్యూట్ 8 సంవత్సరాల్లో రెండు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించింది. జులై 2025లో ఇంగ్లీష్ లోయర్ గ్రేడ్‌లో 3వ ర్యాంకు, ఇప్పుడు ఫిబ్రవరి 2026లో హయ్యర్ గ్రేడ్‌లో 1వ ర్యాంకు పొందింది. ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు ఈ సాఫల్యం పై సంతోషం వ్యక్తం చేశారు.
నైపుణ్యాల ప్రాముఖ్యత:
విద్యార్థులు అకడమిక్ మెరిట్‌తో పాటు టైపు రైటింగ్, కంప్యూటర్ ఆపరేటింగ్ వంటి స్కిల్స్ నేర్చుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఇటువంటి నైపుణ్యాలు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తాయని తెలిపారు.
సహచరులు, తల్లిదండ్రులు, ఇన్స్టిట్యూట్ సిబ్బంది నాగ స్వాతిని అభినందించారు. (ప్రిన్సిపాల్, ఒమేగా టైపు ఇన్స్టిట్యూట్ – గోరంట్ల)

## సీతారాముల కల్యాణానికి గవర్నర్, ముఖ్యమంత్రి లకు టీటీడీ ఆహ్వానం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 20:**

ఒంటిమిట్ట కోదండ రాముని శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఏప్రిల్ 1 జరిగే సీతారాముల కళ్యాణానికి గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లను గురువారం టిటిడి అధికారులు ఆహ్వానించారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆధ్వర్యంలో విజయవాడలో గవర్నర్ సీఎంలను కలిసి రాములోరి కళ్యాణ ఆహ్వాన పత్రికను అందించారు.
రామయ్య క్షేత్రం డిప్యూటీ ఈవో శివప్రసాద్ ఏఈఓ బాలరాజు అర్చకులు వీణా రాఘవాచారి శ్రవణ్ కుమార్ గవర్నర్ సీఎంలకు శాలువా కప్పి వేదమంత్రాల మధ్య ఆహ్వాన పత్రికను శ్రీవారి ప్రసాదాన్ని అందించారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 20:**

ముస్లీం సోదర, సోదరీమణులందరికి " రంజాన్ " శుభాకాంక్షలు తెలిపిన ఒంటిమిట్ట మండలటీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్.
ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ క్రమశిక్షణ, దాన గుణం, భక్తి కలయికే ఈ పవిత్ర రంజాన్ మాసం. ఈ పండుగ ప్రతి ఇంటిలో శాంతి, సుభిక్షం నింపాలని ప్రార్థిస్తూ, మరోసారి అందరికి " రంజాన్ "శుభాకాంక్షలు తెలిపారు

## గాలి వానల బీభత్సానికి కుదేలైన ఉద్యాన పంటలు

### పరిశీలించిన సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**జనసముద్రం న్యూస్ నార్పల, మార్చి 20**

అనంతపురం జిల్లా నార్పల మండలం గంగణపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా అరటి తోటలు నేలమట్టమవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు.
ఈ నేపథ్యంలో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గ్రామాన్ని సందర్శించి, నష్టపోయిన తోటలను ప్రత్యక్షంగా పరిశీలించారు. కూలిపోయిన అరటి మొక్కలను చూసి రైతుల పరిస్థితిని తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆలం వెంకట నరస నాయుడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పంటలు పూర్తిగా నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ, "ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ప్రతి రైతుకు న్యాయం జరుగుతుంది" అని భరోసా ఇచ్చారు. నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి తోటలను



ఉద్యాన శాఖ అధికారులు మరియు దెబ్బతిన్న రైతుల సమక్షంలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ

పరిశీలించిన ఆమె, నష్ట నివేదికను త్వరితగతిన సిద్ధంచేసి ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు.
అకాల వర్షాల దెబ్బతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఫ్యాక్షన్ వద్దు.. ప్రాంతాల అభివృద్దే ముద్దు..!

- ప్రశాంత వాతావరణంలో ప్రగతి సాధించాలి..!
- మంచికల్లు గ్రామ ఫ్యాక్షన్ కు జూలకంటి చెక్ ..!

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 20**

ఫ్యాక్షన్ వద్దు.. ప్రాంతాల అభివృద్దే ముద్దు అని ఎమ్మెల్యే జూలకంటి హతవు పలికారు.
శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెంటచింతల మండలం మంచికల్లు గ్రామంలో నెలకొన్న గొడవలపై పార్టీలకు అతీతంగా ఇరు వర్గాలను పిలిచి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడి, రాజీ కుదిర్చాడు.
**ఈ సందర్భంగా ఇరు వర్గాలతో ఆయన మాట్లాడుతూ..**
గ్రామంలో అందరూ కలిసి ఉండడమే కాకుండా ఫ్యాక్షన్ రాజకీయాలకు దూరంగా ఉండాలని కోరారు. ముఠా తగాదాలు వల్ల జరిగే నష్టాన్ని వివరించారు. గత ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగాయని ఇకమీదట అలాంటి తప్పులు చేయవద్దని సూచించారు.
ప్యాక్షన్ రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించేది లేదని తేల్చి చెప్పారు.
అనంతరం ఎమ్మెల్యే సూచనలు, సలహాలకు సంతృప్తి చెందిన ఇరువర్గాల వారందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగి, మిఠాయిలు పంచుకున్నారు.
ఎమ్మెల్యేతో భేటి అయిన వారిలో గ్రామ సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, రెండవ సర్పంచ్ గోగుల చినపుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గోగుల వెంకటేష్ రెడ్డి,



మాజీ సర్పంచ్ గీదా సీతారామరెడ్డి, కెనాల్స్ చైర్మన్ మద్దిగపు పిచ్చిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగుల వెంకట్రామిరెడ్డి, నెమలి రంగారెడ్డి, గోగుల లక్ష్మారెడ్డి, YSRCP సీనియర్ నాయకులు మేకపోతుల పేర్రెడ్డి, పల్లెల రామిరెడ్డి, మద్దిగపు రామిరెడ్డి, స్వామి రెడ్డి, కోలగొట్ల బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు గ్యాస్ కష్టాలు.. సిలిండర్ల కోసం ఎదురుచూపులు..!

**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి**

ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది.సిలిండర్లు అందక అంగన్‌వాడీ కేంద్రాలు,హాస్టళ్లు, గురుకులాలు, చిన్నపాటి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
జిల్లా వ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడటంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన పోషకాహారం తయారీలో ఆటంకాలు తలెత్తుతున్నాయి. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్ద రోజులు తరబడి వేచి ఉండాల్సి వస్తోందని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు సమయానికి పోషకాహారం అందించలేక తీవ్ర ఇబ్బందులు




పడుతున్నామని వారు వాపోతున్నారు.
మరోవైపు గన్నవరం పట్టణంలో గ్యాస్ కోసం వినియోగదారులు ఏజెన్సీల వద్ద బారులు తీరుతున్నారు. సర్వర్ సమస్య కారణంగా సరఫరాలో ఆలస్యం జరుగుతోందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, గోదాంలలో నిల్వలు ఉన్నా స్టాక్ లేదంటూ బ్లాక్ మార్కెట్‌కు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.
ఇక చిన్నపాటి వ్యాపారస్తులు, హోటళ్లు, డాబాల నిర్వాహకులు కూడా నిత్య వంట కోసం సిలిండర్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ అందుబాటులో లేక కట్టెల పొయ్యులపై వంట చేయాల్సిన దుస్థితి నెలకొంది.
హాస్టళ్లు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో తీవ్ర గ్యాస్ సమస్య నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి, పసిపిల్లలకు పోషకాహారం అందించే కేంద్రాలకు ఎలాంటి అంతరాయం లేకుండా నేరుగా సిలిండర్ల సరఫరా జరిగేలా తక్షణ ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరుతున్నారు

## యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి: యార్లగడ్డ

### వైసిపి ప్రభుత్వ హయాంలో 4,100మంది నిరుద్యోగుల ఆత్మహత్య

**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు యువతకు భరోసా ఇచ్చారు. నిరుద్యోగ యువతకు ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేసిన యార్లగడ్డ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఈ 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 6,28,347 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఇవే కాకుండా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో తమ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. కొత్తగా విడుదల చేసిన జాబ్ కాలండర్లో ప్రధానంగా విద్యాశాఖ, పోలీస్ శాఖలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. ఉన్నత విద్యలో ఖాళీగా ఉన్న 3వేలమంది జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ కోసం నేడు మరోసారి డిఎస్సీ ని ప్రకటించామని, వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామన్నారు.
పరిపాలన విభాగంలో ప్రతిష్టాత్మకమైన గ్రూప్ 1,



గ్రూప్ 2 ఉద్యోగాల కోసం 600 పోస్టులు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఒక వెయ్యి కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వివరించారు. ఉద్యోగాల భర్తీలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశలోనూ క్యాలెండర్లో స్పష్టమైన గడువు ఇవ్వటం జరిగిందన్నారు.
తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఇప్పటివరకు 30,607 డీఎస్సీ, కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి చేశామన్నారు. ఎమ్మెస్ఎంఈ ల నుంచి 2,48,906 మందికి ఉపాధి కల్పించామని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1,46,627 మంది, పరిశ్రమల రంగంలో 95,174 మంది, ఫుడ్ ప్రాసెసింగ్ లో 64,035 మంది, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ 13,866, పర్యాటక రంగంలో 5,028 మంది వెరసి మొత్తం 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించామని చెప్పారు.
ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. వైసీపీ అధికారంలో ఉండగా రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలను తీసుకురాక పోగా కమిషన్ల కోసం వేధించి ఉన్న పరిశ్రమలను తరిమేసారని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రాడ్యుయేట్లలో 24% నిరుద్యోగంతో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవడం శోచనీయమన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్సీఆర్ బి నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉపాధి లేక 4, 100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపటంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి చంద్రబాబునాయుడు యువతకు అండగా నిలిస్తే జగన్మోహన్ రెడ్డి తన అవినీతి, అరాచక పాలనతో విద్యార్థి, యువత కు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్తునునాశనంచేశారనియార్లగడ్డమండిపడ్డారు.
యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమ పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ కు ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా వెంకట్రావ్ పిలుపునిచ్చారు.

## సీతానగరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఎన్ క్యు ఏ ఎస్ బృందం వర్చువల్ తనిఖీ

**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 20/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సీతానగరం-2 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం'లో శుక్రవారం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ బృందం వర్చువల్ తనిఖీ నిర్వహించింది. కేంద్రంలో అందుతున్న సేవలు, వైద్య పరికరాల నిర్వహణను బృందం పరిశీలించింది. జిల్లా ఎన్ క్యు ఏ ఎస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధా మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇక్కడ 14 రకాల పరీక్షలు, 105 రకాల మందులు




అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఆరోగ్య కేంద్రానికి వారం రోజుల్లో ఎన్ క్యు ఏ ఎస్ నుండి అధికారిక గుర్తింపు పత్రం లభిస్తుందని ఆమె వెల్లడించారు.




ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఏవీకే చైతన్య, డాక్టర్ శైలజా రాణి, సర్పంచ్ కె. ముత్యాలు, వైద్య సిబ్బంది వై.ఎస్. రాయుడు, జి. దైవకృప, ఎం.ఎల్.హెచ్.పి బేబీ స్వరూప మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న పంగులూరి అంజయ్య



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మార్చి 20;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కారంపూడి టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టడం జరిగింది. ఆయనతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 20 లక్షల ఉద్యోగాల కల్పనలో రాజీపడం! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 20**

రాష్ట్ర యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఎక్కడా రాజీపడమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.., ఉగాదికి కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పై ప్రశంసజల్లులు కురింపించారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని, అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో దాదాపు 6 లక్షల పైగా ఉద్యోగ, ఉపాధి కల్పన జరిగిందని చెప్పారు. అంతేకాక రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనతో యువతకు మరిన్నీ ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీ చేయడానికి విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ యువత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సర "ఉగాది" పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన విష్ణువర్ధన్ ముదిరాజ్



**జనసముద్రంన్యూస్, మార్చి 20;**

తెలుగువారికి కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు నాంది పలికే పవిత్ర పర్వదినం ఉగాది.

ఈ శుభసందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని ఆ భగవంతుడిని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు & ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ తెలిపారు.

## కవుల రసజ్ఞతతో మెరిసిన సాహిత్య విందు

- ఘనంగా మాచర్ల ఉగాది కవుల సభ
- కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 20;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సాంస్కృతిక వాతావరణం కళకళలాడింది. శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన "ఉగాది కవి సమ్మేళనం" కార్యక్రమం ఘనంగా జరిగింది.

శుక్రవారం పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు తమ కవిత్వంతో ఉగాది పర్వదిన ప్రత్యేకతను చాటిచెప్పారు. డాక్టర్ బెజ్జంకి జగన్నాథ చార్యులు, డాక్టర్ ముట్టుకుల కమలహాసన్, సాయి మార్కొండా రెడ్డి, కోడెల పూర్ణచంద్రరావు, గాదె రామకృష్ణరావు, ముప్పవరపు గాంధీ, ఈవీఎల్ఎన్ మూర్తి, దుబ్బలదాసుకవి, జూలకంటి పోలిరెడ్డి తదితరులు తమ కవితా పఠనంతో సభికులను ఆకట్టుకున్నారు. ఉగాది ఆత్మీయత, తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యత, సమాజంలోని మార్పులు వంటి అంశాలపై కవులు విభిన్న కోణాల్లో తమ భావాలను వ్యక్తం చేశారు. ఈ కవి సమ్మేళనం సాహిత్యరసికులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందించింది. ప్రతి కవి తనదైన శైలిలో కవితలను వినిపించగా, సభికులు చప్పట్లతో అభినందించారు. ముఖ్యంగా ఉగాది పచ్చడి, జీవన రుచులు, కాలచక్రం వంటి ప్రతీకలను కవిత్వంలో ప్రతిబింబిస్తూ పలువురు కవులు ఆకట్టుకున్నారు. కార్యక్రమం చివరిలో దుర్గి వాస్తవ్యులు బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఎర్రోజు వీర నరసింహాచార్యులు రచించిన "ఆచార్య స్తుతి గేయమాలిక" అనే పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయితను, సభలో పాల్గొన్న ప్రముఖులను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుగు సాహిత్య పరంపరను కొనసాగిస్తూ, కొత్త తరానికి సాంస్కృతిక విలువలను పరిచయం చేయడంలో సమితి ముఖ్య పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కార్యక్రమ నిర్వాహకుడు ముప్పవరపు గాంధీని ప్రత్యేకంగా అభినందించి, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలిశెట్టి పుల్లారావు, ఓరుగంటి చెన్నకేశవరావు, స్థానికులు, సాహితీ ప్రియులు, కవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 20 లక్షల ఉద్యోగాల కల్పనలో మాత్రం రాజీపడబోం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 20 ;**

ఏపీ రాష్ట్ర యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనలో ఎక్కడా రాజీపడమని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.., ఉగాది కి కూటమి ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ పై ప్రశంసలజల్లు కురింపించారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని, అధికారంలోకి వచ్చిన 21 నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో దాదాపు 6 లక్షల పైగా ఉద్యోగ, ఉపాధి కల్పన జరిగిందని చెప్పారు. అంతేకాక రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనతో యువతకు మరిన్నీ ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీ చేయడానికి విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ యువత పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు.

## 218 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం.




**పుల్లల చెరువు,మార్చి 21 జన సముద్రం న్యూస్.**

గత రెండు రోజులుగా గాలి వాన భీభత్సానికి పుల్లల చెరువు,ఎర్రగొండపాలెం మండలాల్లో మొక్కజొన్న పంటకు తీవ్రనష్టం జరిగిందని ఎర్రగొండపాలెం వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకట రమణ తెలిపారు.గాలి వానకు మొక్కజొన్న పంట నెలకొరిగిందని ఆయన తెలిపారు.మండలంలోని కోమరోలు,

ఏండ్రాపల్లి గ్రామాల్లో 218 ఎకరాల్లో మొక్కజొన్న పంట గాలివానకు నెలకొరిగి నష్టం జరిగిందన్నారు.

ఎర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి గ్రామంలో 56 ఎకరాలలో కోతకు సిద్ధమైన మొక్కజొన్న పంట గాలివానకు నెలకొరిగి నష్టం జరిగిందన్నారు.పంటనష్ట వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు నాయక్,వివిఏ మీరావలి, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 20;**

రంజాన్ పండుగను పురస్కరించుకొని స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని శుద్ధ గుంతల ప్రాంతంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న పూరి గుడిసెలో నివాసముంటున్న దేరంగుల వెంకటేశ్వర్లు,అంజమ్మ మరియు మానసిక వికలాంగురాలు కుమార్తె లక్ష్మీ ల కుటుంబానికి నిత్యావసర సరుకులు, బట్టలు, గాజులు, ఫ్రూట్స్, టూత్ పేస్ట్ సబ్బులు,వాళ్లకి ఎలాంటి అవసరం గుర్తించి అన్ని అవసరాలు తీర్చినట్లు స్వామి వివేకానంద చారిట్రబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. అంతేకాకుండా దేరంగుల అంజమ్మ కు రెండు కళ్ళు కనిపించక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి మీనాక్షి కంటి హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం చేయించినట్లు తెలిపారు. ఇప్పుడు ఆమె చాలా ఆనందంగా, సంతోషంతో ఉన్నది. అంతేకాకుండా మానసిక వికలాంగురాలైన కుమార్తె లక్ష్మి అపరిశుభ్రంగా ఉండుట గమనించి ఆమెకు గుండు చేయించి గోర్లు కట్ చేసి షాంపూలు ఇచ్చి ఆమె పరిశుభ్రంగా ఉండే విధంగా చేసినట్లు గోవింద రెడ్డి తెలిపారు. మానవసేవయే మాధవసేవ అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో అంతేకాకుండా ఎవరైతే ఇతరుల కోసం జీవిస్తున్నారో వారు నిజంగా జీవిస్తున్నారన్న సూక్తితో అంతేకాకుండా మానవుడై పుట్టినందుకు ఈ పేద ప్రజల కోసం, సమాజం కోసం, దేశం కోసం ఒక చిన్న మంచి పని చేసి చనిపో అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని దాతలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోపనిచేస్తున్న టీచర్ గంధ్రకోట శివసుందర ప్రసాద్ మరియు వారి ధర్మపత్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గంధ్రకోట వల్లి మాధవి మరియు కండ్లకుంట గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న చెన్నుపల్లి రుక్మిణి ల సహాయంతో ఆ కుటుంబానికి సహాయం చేసినట్లు గోవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి దాతలు ఉండుటవలన నే మేము అనేక సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నామని, ఈ దేశంలో ఎంతోమంది పేద ప్రజలు పశువులు లాగా జీవిస్తున్నారని వారి శ్రమతోమనవిద్య నేర్చుకుని, డబ్బు సంపాదించుకొని వారి గోడు కొంచమైన పట్టించుకోకపోతే వాడు దేశద్రోహి అని అన్న స్వామి వివేకానంద స్ఫూర్తితో పేద ప్రజలకు నిత్యము సహాయ సహకారాలు ఏదో ఒక విధంగా అందజేస్తూనే ఉంటామని తెలిపారు. అనాథలు, వృద్ధులు, వికలాంగులు, అంధులు, యాచకులు వారే మన ప్రత్యక్ష దైవాలని వారిని దైవంతో సమానంగా సేవించినప్పుడే ఆ భగవంతుని కృపకు పాత్రులం కాగలమని గోవిందురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు గోవిందరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చూసి ఆ ఇంటి పరిసరాల వారు మరియు పట్టణ ప్రజలు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందిస్తున్నారు. అంతేకాకుండా పట్టణంలో లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే మెట్టు గోవిందరెడ్డి ని అభినందిస్తున్నారు.

## గ్యాస్ సిలిండర్ కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

- మూత పడుతున్న ఫుట్ పాత్ హోటల్ వ్యాపారాలు
- అధిక ధరకు సిలిండర్ కొని హోటల్స్ ను రన్ చేస్తున్న వ్యాపారులు
- అధిక ధరలను ప్రజల నెత్తిన రుద్దుతున్న వ్యాపారులు
- ఇబ్బందులు పడుతున్న పేద మధ్యతరగతి ప్రజలు
- కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్న ప్రజలు



**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,మార్చి21,**

వంట గ్యాస్ సిలిండర్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,,గ్యాస్ కి కంప్లైంట్ ఇచ్చిన 15,20 రోజుల తరువాత గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని దీని ఫలితంగా వంట కు చాలా ఇబ్బందులు పడుతున్నాం అని పలువురు పేద మధ్య తరగతి ప్రజలు చెబుతున్నారు,,వంట గ్యాస్ కొరత వలన చాలా ప్రాంతాలలో ఫుట్ పాత్ హోటల్ చాలాన్నీ వంట గ్యాస్ కొరత వలన మూతబడే పరిస్థితి వొచ్చిందని పలువురు ఫుట్ పాత్ వ్యాపారులు చెబుతున్నారు,,వీధి లో టిఫిన్ వ్యాపారాలు చేసే వ్యాపారులు కట్టెల పొయ్యాల పై టిఫిన్ తయారు చేసి విక్రయిస్తున్నామని చెబుతున్నారు,,విశాఖ పోర్ట్ ఏరియా లో అలాగే టౌన్ కొత్త రోడ్డు ప్రాంతాలు టీ దుకాణాలు నిర్వహించే వ్యాపారులు పోర్ట్ రోడ్లు పై పడి పోయిన వెస్ట్ బొగ్గు గుండాను నీటితో తడిపి ఉండలుగా తయారు చేసి వాటిని ఎండ బెట్టి ఆ టీ తయారు చేసి విక్రయిస్తున్నట్లుగా చెబుతున్నారు,,క్యాటరింగ్ వ్యాపారులు తమ యొక్క వంటల తయారీకి కట్టెలను ఆశ్రయిస్తున్నారు,,కొంతమంది హోటల్ వ్యాపారులు ,ఫస్ట్ ఫుడ్ వ్యాపరులు, పానీ పూరి చాట్ వ్యాపారులు అధిక ధరలకు వంట గ్యాస్ సిలిడర్ కొని తమ యొక్క వంటకాలను తయారు చేసి అధిక ధరలకు వినియోగ దారులకు విక్రయిస్తున్నారు,,

అధిక ధరలకు కొనలేక పేద మధ్య తరగతి ప్రజలు త్రివ్ర ఇబ్బందులు పడుతున్నారు,,ప్రభుత్వాలు గృహ అవసర వినియోగదారులకు మొదట ప్రాముఖ్యత గ గ్యాస్ అందే విధంగా చర్యలు చేపట్టాలి అని పలువురు కోరుతున్నారు,, ఇప్పటి కైన ప్రపంచంలో ఉన్న ప్రజలు యొక్క ఇంధన కష్టాలను తెలుసుకొని ప్రపంచ దేశాధినేతలు అందరు ఏకమై గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం ముగిసేవిధ్ధంగా చర్యలు తీసుకుంటారని తమంత ఆశిస్తున్నామని పలువురు ప్రజలు కోరుతున్నారు,,

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు : విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికీ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో ఉన్నారని తెలిపారు. ఇమామ్‌లు మరియు మౌజన్‌ల గౌరవ వేతనాల నిమిత్తం ప్రభుత్వం రూ. 45 కోట్ల భారీ నిధులను విడుదల చేసారని వివరించారు. గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాల బకాయిలను, రంజాన్ కానుకగా కూటమి ప్రభుత్వం ఒకేసారి క్లియర్ చేసిందని యార్లగడ్డ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లింలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, వారి సామాజిక, ఆర్థికాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పథకాలను పునరుద్ధరిస్తూ, మైనారిటీల ఆత్మగౌరవాన్ని కాపాడేలా అడుగులు వేస్తున్నామని యార్లగడ్డ వెంకట్రావ్ స్పష్టం చేశారు.

## అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలి ఎమ్మెల్యే మద్దిపాటి.







**జనసముద్రం న్యూస్ ,మార్చి 20**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ఆరోగ్య సమాజం చూడాలి అంటే అందరూ ప్రకృతి వ్యవసాయం అనుసరించాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

ద్వారకాతిరుమల అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గో సమ్మేళనం ఆవుల అందాల ,పాల పోటీలకు ముఖ్య అతిథిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు.విశిష్ఠ అతిథులుగా ,ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు , రాష్ట్ర ఆప్కాబ్ చైర్మెన్ గన్ని వీరాంజనేయులు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంట మురళి అందరూ కలిసి కార్యక్రమాన్ని శుక్రవారం జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. వ్యవసాయం పై అవగాహన సదస్సు నిర్వహించారు.పోటీలలో పాల్గొనేందుకు అనేక జిల్లాల నుంచి తరలివచ్చిన పలు రకాల జాతుల ఎద్దులు, ఆవులతో మార్కెట్ యార్డ్ ప్రాంగణం కళకళలాడుతోంది. గో సమ్మేళనం పేరుతోమూడురోజులపాటుపోటీలు జరగనున్నాయి. ఆవుల పాల ఉత్పత్తి పోటీలతో పాటు ఎద్దుల అందాల పోటీలు జరుగుతున్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కలుషితం అవుతున్న ఈ పర్యావరణాన్ని కాపాడుకోవాలని అందుకు ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం చెయ్యాలని దానికి అవసరమైన గోవులను కూడా పెంచి పాడి పంట రైతులతో పాటు పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ,దేవరపల్లి వీరస్వామి చౌదరి , ఏపూరి దాలయ్య, మల్లిపెద్ది వెంకటేశ్వర రావు , ఏఎంసి వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు ద్వారకాతిరుమలలో సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ఒంగోలు గోజాతి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణి ,రాజమండ్రి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి దొరజీ చౌదరి , స్థానిక సర్పంచ్ కుంటం స్వర్ణలత , జడ్పీటీసీ శ్యామ్యూల్ , గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి , మట్టపర్తి రూపేష్ కుమార్ , జనసేన మండల ప్రెసిడెంట్ దాకారపు నరసింహమూర్తి,మండల యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ , నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు ,నాలుగు మండలాల సొసైటీ చైర్మన్లు,మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యుడు ఆలూరి రామ్ రెడ్డిని ఘనంగా సన్మానించిన న్యాయ విద్యార్థులు

**జనసముద్రం న్యూస్ అనంతపురం మార్చి 20**

అనంతపురంలో ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యుడు ఆలూరి రామ్ రెడ్డిని న్యాయ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. న్యాయ రంగంలో ఆయన సాధించిన విశిష్ట విజయాలు, ప్రజలకు అందించిన సేవలు, యువ న్యాయవాదులకు అందిస్తున్న మార్గదర్శకత్వం పట్ల కృతజ్ఞతగా ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులు మాట్లాడుతూ, “ఆలూరి రామ్ రెడ్డి గారు న్యాయవాద వృత్తిలో ఆదర్శంగా నిలుస్తూ, న్యాయ విద్యార్థులకు స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలుస్తున్నారు” అని పేర్కొన్నారు.

సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆయన సేవలను



కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆలూరి రామ్ రెడ్డి మాట్లాడుతూ, “న్యాయ విద్యార్థులు క్రమశిక్షణ, నిబద్ధతతో చదువుకుని సమాజానికి న్యాయం చేసే బాధ్యతను తీసుకోవాలి” అని సూచించారు. తమపై చూపిన గౌరవానికి విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు న్యాయ విద్యార్థులు, పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వ్యాఖ్యలు దుర్మార్గం: గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి

**గన్నవరం: జన సముద్రం ప్రతినిధి సురేష్**

ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు పేద విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ, గరికపాటి వ్యాఖ్యలపై ప్రభుత్వం సుమోటుగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ విషయాన్ని లేఖ ద్వారా కూటమి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఆమె తెలిపారు.

అమానవీయ వ్యాఖ్యలు: పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు “మిథ్య“ అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. ఆకలి తీరితేనే




చదువు అబ్బుతుందనే కనీస స్పృహ లేకుండా మాట్లాడటం అమానవీయం.శాస్త్రీయతకు విరుద్ధం: మధ్యాహ్న భోజనం వల్ల బడికి వచ్చే పిల్లల సంఖ్య పెరిగిందని, డ్రాప్‌అవుట్‌లు తగ్గాయని అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది తెలిసి కూడా విద్యార్థులను “శోభనం పెళ్లికొడుకు“తో పోల్చడం గరికపాటి అహంకారానికి నిదర్శనం.

**ఆకలిని కించపరచడం:**

దేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే, వారికి అందించే కోడిగుడ్డును “గాడిద గుడ్డు“ అని సంబోధించడం ఆకలిని కించపరచడమే.ప్రభుత్వ బాధ్యత – బిచ్చం కాదు: విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత. దానిని “బిచ్చం“ అని పిలవడం గరికపాటి విజ్ఞతకే వదిలేస్తున్నాం. కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలపై ఎన్నడూ నోరు మెదపని గరికపాటి, పేద పిల్లల అన్నంపై విషం కక్కడం దుర్మార్గం.గరికపాటి నరసింహారావు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు.

# ఘనంగా సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు పుట్టినరోజు వేడుకలు

**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 20/జనసముద్రం న్యూస్ :**

సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు జన్మదిన వేడుకలు సీతానగరం మండలంలోని పార్టీ కార్యాలయం సహా సింగవరం, చిన్న కొండేపూడి, శ్రీరామనగరం గ్రామాల్లో పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్ ట్రావెల్స్ యూనియన్ అధ్యక్షుడు గడగొట్టి ప్రశాంత్ కుమార్, సీతానగరం ప్రెస్ క్లబ్ సభ్యులు, వంగలపూడి అంబేద్కర్ యూత్ సభ్యులు వీరబాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పలివెల వీరబాబు పేర్కొన్నారు.



ఈ వేడుకల్లో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పొగాకు రైతులకు ఊరటనివ్వండి : ఎంపీ పురందేశ్వరి

**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 20/జనసముద్రం న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ రైతు ప్రతినిధులు, టొబాకో బోర్డు చైర్మన్ కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పియూష్ గోయల్‌లను ఎంపీ దగ్గుబాటి పురమందేశ్వరి నేతృత్వంలో కలిశారు.

ఈ సందర్భంగా జీఎస్టీ రూల్ 31డి లోని లోపాల వల్ల “పన్నుపై పన్ను“ పడుతోందని, దీనివల్ల చట్టబద్ధమైన సిగరెట్ల ధరలు పెరిగి అక్రమ వ్యాపారం పెరుగుతోందని వివరించారు. అక్రమ సిగరెట్ల వినియోగం పెరగడం వల్ల దేశీయ ఎఫ్ సి



వి పొగాకుకు డిమాండ్ తగ్గి, వేలంలో ధరలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే రూల్ 31డి లో సవరణలు చేసి పన్ను భారాన్ని తగ్గించాలని, అక్రమ రవాణాను అరికట్టి లక్షలాది మంది పొగాకు రైతుల జీవనోపాధిని కాపాడాలని రైతులతో కలిసి ఎంపీ పురందేశ్వరి



కేంద్ర మంత్రులకు విన్నవించారు.

ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు చైర్మన్ సి. యశ్వంత్ కుమార్, జి. నాగరాజు,ఓబులినేని కృష్ణచైతన్య,తదితరులుపాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్


**వెల్దండ, మార్చి, 21(జనసముద్రం న్యూస్)**



రంజాన్ మాసం అంతా ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి నిబద్ధతతోని ఉపవాస దీక్షలు ఆచరించి ఆధ్యాత్మిక విలువలను చాటుకున్నారని చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసు పేర్కొన్నారు,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దండ మండల ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు,శాంతి సోహార్దత సహనం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఈ పవిత్ర రంజాన్ పండగ సమాజంలో ఐక్యతను మరింత బలపరచాలని ఆకాంక్షించారు,అల్లాహ్ కృపతో వెల్దండ మండల లోని ప్రతి ముస్లిం సోదర సోదరీమణుల ఇళ్లల్లో సుఖశాంతులు నెలకొని అందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని చేర్యాకర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ కోరుకున్నారు.

# రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్న యువకుడు



మల్లిఖార్జునాచారి ఫైల్ ఫొటో

**జనసముద్రం న్యూస్, మాచర్ల రూరల్, మార్చి 20;**

బెల్లంకొండ రైల్వే సిగ్నల్స్ సమీపంలో రైలు పట్టాలపై ఓ వ్యక్తి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు మృతుడు పల్నాడు జిల్లా మాచర్ల మండలం కంభంపాడు కు చెందిన మల్లికార్జునాచారి గా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజమోహన్రావు తెలిపారు. ఈ ఘటనలో మల్లిఖార్జునా చారి తల ముక్కలైంది.

# హుజూర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**జన సముద్రం న్యూస్ 20 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి**

పవిత్ర రంజాన్ సందర్భంగా రంజాన్ చివర శుక్రవారం రోజున తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో హుజూర్నగర్ లో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. పట్టణంలోని ఉస్మానియా పెద్ద మసీదులో ముస్లిం సోదరులందరికీ స్వీట్లు పండ్లు పంపిణీ చేసి ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ కుల , మతాలకతీతంగా హిందూ , ముస్లింలు అన్నదమ్ముల వలె మెలగాలని కోరారు. ముస్లిం సోదరులందరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ , పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్ , ఎచీఖజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి , బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ , తెలుగు యువత పట్టణ అధ్యక్షులు నందిగామ నగేష్, జిల్లా నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్ , రైతు సంఘం నాయకులు వట్టికూటి లింగయ్య గౌడ్ , పలువురు ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఒంటిమిట్ట రామయ్య రథోత్సవానికి సర్వం సిద్ధం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 20:**



ఒంటిమిట్ట కోదండ రామాలయం వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఏప్రిల్ 2న నిర్వహించే రథోత్సవానిక త్వరత గతిన సర్వం సిద్ధం చేయాలని టిటిడి సివిల్ విభాగం ఎస్సీ మనోహర్ గుత్తేదారులను ఆదేశించారు.

శుక్రవారం ఒంటిమిట్ట రామాలయ ఆవరణంలోని రథోత్సవానికి సిద్ధమవుతున్న రామయ్య రథాన్ని ఆయన పరిశీలించారు. రామయ్య రథాన్ని సుందరంగా రంగులతో ముస్తాబ్ చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి సివిల్ విభాగం ఏయ్అమర్నాథరెడ్డి వర్కి ఇన్స్పెక్టర్ నారాయణ గుత్తేదారుడు కట్టా సుబ్బరాయుడు పాల్గొన్నారు

# చిన్న వెంకన్న సేవలో చినజీయర్ స్వామి.



చినజీయర్ స్వామికి శ్రీవారి జ్ఞాపికను అందిస్తున్న ఆలయ చైర్మన్, ఈవో

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 20 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, పద్మ భూషణ్ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి శుక్రవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రంశెట్టి భద్రాజి, ఆలయం అనువంశిక ధర్మకర్త నివృతరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. కొంతమంది భక్తులు చినజీయర్ స్వామివారి ఆశీర్వచనం పొందారు. అనంతరం ద్వారకాతిరుమల అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన గో సమ్మేళనం ఆవుల అందాల, పాల పోటీల కార్యక్రమంలో పాల్గొని గోవులకు స్వామీజీ గో పూజలు నిర్వహించారు. ఆవులను పూజించడం వల్ల సకల దేవతల ఆశీస్సులు లభిస్తాయని స్వామీజీ అన్నారు.

# చిన్న వెంకన్న సేవలో ఎమ్మెల్యేలు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 20 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, శుక్రవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి భద్రాజి స్వామివారి జ్ఞాపికను అందించారు.

ఈ క్రమంలో మండలంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు తదితరులున్నారు.



# మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 20;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు ఉదయం 9 గంటలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొంటారని శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# స్కూల్ బస్సు ఢీకొని పాడిగేదె మృతి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 20/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం రాజంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ప్రైవేటు స్కూలుకు చెందిన బస్సు అతివేగంతో దూసుకొచ్చి, స్థానిక రైతు కందుకూరి సురేష్ కుమార్‌కు చెందిన పాడిగేదెను బలంగా ఢీకొట్టింది. అతివేగంగా వచ్చిన స్కూల్ బస్సు పాడిగేదెను ఢీకొట్టడంతో అది అక్కడికక్కడే మృతిచెందింది.

మరణించిన గేదె విలువ సుమారు ఒకలక్ష 50 వేల రూపాయలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మంచాలమ్మ తల్లి బోనాలు విందులో పాల్గొన్న గడికోట మోహన్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ మార్చ్ 20**

రామాపురం మండలం రాచపల్లి గ్రామం ఎగువ కొవ్వూరివాండ్లపల్లి చెందిన లికొవ్వూరి శ్రీనాథ్ రెడ్డి మంచాలమ్మ తల్లికి శుక్రవారం నాడు బోనాలు సమర్పించి సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మంచాలమ్మ తల్లికి భక్తిపూర్వకంగా బోనాలు సమర్పించడం ఆనందదాయకమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రాచపల్లి సర్పంచ్ వెంకట రెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, పెద్దిరెడ్డి, సుబ్బారెడ్డి, చలమా రెడ్డి, యోగంజుల రెడ్డి,ప్రకాష్ రెడ్డి, ధర్మారెడ్డి, గణేష్ కుమార్ రెడ్డి,నాగార్జున,సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటి వేదికగా ఏప్రిల్ 5 గాయనీ గాయకులచే అన్నమయ్య సంకీర్తనలు ఆలాపన

**లక్కిరెడ్డిపల్లి: జన సముద్రం న్యూస్ మార్చి 20**



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లో ఏప్రిల్ 5 ఆదివారం ఉదయం 8 నుండి సాయంత్రం 8 గంటల వరకు అన్నమయ్య సంకీర్తనలహరి....ఈవెంట్ అన్నమయ్య వర్ధంతి సందర్భంగా నిర్వహించబడునని ఈవెంట్ ఆర్గనైజర్ ఆకాశవాణి గాయకులు తుమ్మల హరినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాయచోటి – మదనపల్లి రోడ్ లోని భాను హరి ఫంక్షన్ హాల్ నందు ఏప్రిల్ 5 న జరగబోవు ఈవెంట్ లో అన్నమయ్య సంకీర్తనలు ఆలపించు గాయనీ గాయకులు 1 సోలో 3 డ్యూయెట్ డివోషనల్ సంకీర్తనలు ఆలపించుటకు పాల్గొను అవకాశం ఇవ్వడం జరుగుతుందని. కావున 9440920663 నెంబర్ కు సంప్రదించి ఈనెల 28 శనివారం వరకు సంకీర్తనలు పంపించుటకు అవకాశం కలదు. కావున త్వరపడి రిజిస్ట్రేషన్ తో పాటు 4 సంకీర్తనలు పంపవలసినదిగా కోరడమైనది. కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఉత్తమ క్రీడా శిక్షకులు పురస్కారం పొందిన విజయ్ గోగులమూడి



**జనసముద్రం న్యూస్ , మార్చి 20**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం చిన్న ఆవుటపల్లి గ్రామానికి ప్రముఖ వ్యాయామ ఉపాధ్యాయులు, అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు విజయ్ గోగులమూడి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులుగా పురస్కారాన్ని అందుకున్నారు. నేచర్ సేవా ఫోడేషన్ వారు ప్రతి ఏటా ఉగాది పార్వదినాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయిలో వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారిని గుర్తించి పురస్కారలను ఇస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్రీడా రంగంలో విశేష సేవలు అందించిన విజయ్ గోగులమూడి గురించి మాట్లాడుతూ శరీరానికి కష్టం, మనసుకు పట్టుదల, మైదానంలో రక్తాన్ని చెమటగా మార్చే వేళ, దేశ ప్రతిష్టను ఆకాశమంత ఎత్తున నిలిపే వేళ క్రీడలే జీవిత గమ్యంగా విజయ్ ప్రయాణం సాగిందని అన్నారు. ఎంతో మంది మట్టిలో మాణిక్యలైన విద్యార్థినీ, విద్యార్థులను వెలికి తీసి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దిన విజయ్ సత్కారించుకోవటం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా విజయ్ కుమార్, సుమలత దంపతులను దుస్సాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందచేశారు. అనంతరం విజయ్, సుమలత దంపతులను వేద పండితులు వేద మంత్రాలతో వేదాశ్రీవాదములు అందచేశారు.

## ఏబీఎన్ పూర్ణ భౌతిక కాయానికి నివాళులర్పించిన విప్ యార్లగడ్డ



**జనసముద్రం న్యూస్ ,మార్చి 20**

ఏబీఎన్ ఛానల్ బ్యూరో రిపోర్టర్ కాసంనేని పూర్ణచంద్రరావు (పూర్ణ) ఆకస్మిక మృతి విషాదకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ శుక్రవారం ఉదయం విజయవాడ పడమటలోని పూర్ణ స్వగృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్ణ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. అందరితో కలివిడిగా ఉంటూ ఏమాత్రం మొహమాటం లేకుండా నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగిన జర్నలిస్టుని కోల్పోవడం బాధాకరమన్నారు. పూర్ణ లేని లోటు ఆయన కుటుంబానికే కాకుండా జర్నలిజానికి, పేద ప్రజలకు తీరనిలోటని యార్లగడ్డ పేర్కొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్.. రూ.2.38 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**జనసముద్రం న్యూస్ , మార్చి 20**

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారు అన్నారు. శుక్రవారం విజయవాడలోని తన కార్యాలయంలో విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన నడకుదిటి పూర్ణచంద్రరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి మంజూరైన రూ. 2,38,244 ఞాజ పత్రాన్ని ఆయన అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం స్పందించి ఇంతటి ఆర్థిక సహాయం అందించడం పట్ల లబ్ధిదారుని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ రిపోర్టర్ అరె నరసింహాలు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న పరమర్శించన ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



**జనసముద్రం న్యూస్,మార్చి 20,యాదాద్రి భువనగిరి జిల్లా:**

తుర్కపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్ అరె నరసింహాలు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి, బాధితుడిని పరామర్శించారు.

ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## ఆరు గ్యారెంటీలను విస్మరించి న రాష్ట్ర బడ్జెట్

- వ్యవసాయ కూలీలను పట్టించు కోని ప్రభుత్వం
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**భద్రాద్రి , కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (జనసముద్రం న్యూస్ ), మార్చి 20:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆరు గ్యారంటీలను విస్మరించిందని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు.

ఆరు గ్యారెంటీలను పట్టించుకోలేదని అన్నారు.

రైతు కూలీలకు 12వేల పింఛన్, 2500 మహిళా సబ్సిడీ, 15000 రైతు భరోసా వంటి పథకాలకు కేటాయింపులు లేవన్నారు. బీసీ సంక్షేమానికి న్యాయం జరగలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించ లేదన్నారు. విద్యా, వైద్యానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.




**మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

వితంతు,వికలాంగులు, వృద్ధాప్య పింఛన్ల కేటాయింపులు నామమాత్రం గా ఉన్నాయని విమర్శించారు.

మొత్తంగాచూసినపుడు ప్రభుత్వం పేదలను విస్మరించదని అన్నారు

## తాజ్ పూర్ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా 120 కుటుంబాలకు పంపిణీ

**జనసముద్రం న్యూస్ ,మార్చి 20,యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పేద ముస్లిం కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల వారు పండుగ రోజు సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వారి కుటుంబాలకు ఈ తోఫా అందించడం జరిగింది అన్నారు.

అదేవిధంగా గ్రామంలో ఏ వర్గాల వారికైనా ఆపద వస్తే వారి వెన్నంటే ఉంటూ ఆ బాధను వారి భుజాలపై మోస్తూ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారు తెలిపారు.

డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలో పేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు వారి సొంత నిధులతో ఈ రంజాన్ తోఫాను అందిస్తున్నామని తెలుపుతూ గతంలో బిఆర్ఎస్ హయంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టే వారిని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రంజాన్ తోఫా గ్రామంలో ఒక్కరికి కూడా అందలేదని వారు విచారం వ్యక్తం చేశారు.



మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ ముస్లిం కుటుంబాలకు ఈ రంజాన్ తోఫా అందిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడానికి కనిపించే ముస్లింలు రంజాన్ తోఫా అందించడానికి కనిపించరా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదేవిధంగా గ్రామంలో గల ముస్లిం మహిళ ఆమె భర్త చనిపోయిన తర్వాత తనకి ఉండడానికి ఇల్లు కూడా లేదని గమనించి వారికి సొంత నిధులతో దాదాపు లక్ష రూపాయలతో ఒక గృహాన్ని నిర్మించి రంజాన్ రోజు గృహప్రవేశం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు.



గ్రామంలో ముస్లిం సోదరులకే కాకుండా హిందువులు అయినా ఇతర ఏ వర్గాల ప్రజలకైన ఎటువంటి సహాయానికైనా వారు ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కె గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కెహైమద్ మరియు మాజీ వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ముస్లిం నాయకులు, ముస్లిం మైనారిటీ సోదరులు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## ఆదిమూలం అంజయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**జనసముద్రం న్యూస్,మార్చి 20యాదాద్రి భువనగిరి జిల్లా:**

తుర్కపల్లి మండలం కేంద్రానికి చెందిన ఇసియల్ సాక్షి రిపోర్టర్ శ్రీనివాస్ గారి తండ్రి ,ఆలేరు ఎమ్మెల్యే గారి పిఆర్వో ఆదిమూలం సురేష్ గారి పెద్దనాన్న ,సీనియర్ నాయకులు, భాగవత కళాకారుడు ఆదిమూలంఅంజయ్యగుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం కేంద్రంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య మేర అంజయ్య గారి నివాసానికి చేరుకుని, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి



నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ



సానుభూతి వ్యక్తం చేశారు.

## ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఫోటోలకు పాలాభిషేకం

- యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి
- చైర్మన్ రూపనంద రెడ్డి ఆదేశాలతో
- రాష్ట్ర టిడిపి మహిళ నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి
- రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి
- మండల అధ్యక్షులు వాసుదేవ రెడ్డి

**ముక్కా వారి పల్లి, జనసముద్రం న్యూస్ : (ప్రతినిధి. పాణ్యం లోకేష్ బాబు)**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఏ .శ్రీధర్ ,రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి, రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి,యువతకు భరోసా ఇచ్చారు.

నిరుద్యోగ యువతకు ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపనంద రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి, రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, ప్రత్యేకంగాప్రధానమంత్రిచిత్రపటానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్రపటానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి గొప్ప పాలాభిషేకం జరిపించారు రాష్ట్రవ్యాప్తంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.

తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఈ 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 6,28,347 మందికి ఉద్యోగఅవకాశాలు కల్పించినట్లు తెలిపారు.





ఇవే కాకుండా రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో తమ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. కొత్తగా విడుదల చేసిన జాబ్ కాలండర్లో ప్రధానంగా విద్యాశాఖ, పోలీస్ శాఖలకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేసి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు.

ఉన్నత విద్యలో ఖాళీగా ఉన్న 3వేలమంది జూనియర్ లెక్చరర్ల పోస్టుల భర్తీ కోసం నేడు మరోసారి డిఎస్సీ ని ప్రకటించామని, వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న1500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తామన్నారు. పరిపాలన విభాగంలో ప్రతిష్టాత్మకమైన గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల కోసం 600 పోస్టులు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఒక వెయ్యి కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి, రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి నిరుద్యోగ సమస్య తీరే వరకు పూర్తయ్యే వరకు ప్రతి దశలోనూ క్యాలెండర్లో స్పష్టమైన గడువు ఇవ్వటం జరిగిందన్నారు రాష్ట్ర టిడిపి మహిళ నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమ పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు ముక్కా వరలక్ష్మి రెడ్డి, రాష్ట్ర టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసు దేవ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అలసాని శ్రీనివాసులు, పెద్ద ఓ రం పాడు వార్డ్ బూత్ ఇంచార్జ్ కోటకొండ రామయ్య, పాపిరెడ్డి పల్లె వార్డు బూత్ ఇంచార్జ్ చింతా శివ, కాకర్ల వారి పల్లె పంచాయతీ సీనియర్ మండల టిడిపి నాయకులు శివయ్యనాయుడుపెద్దఊరంపాడు గ్రామపంచాయతీ నాయకులు మన్నూరు శంకర్ రెడ్డి కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, చిన్న ఓరంపాడు సీనియర్ నాయకులు నాగినేని రమేష్ నాయుడు, రాష్ట్ర జనసేన నాయకులు తాతం శెట్టి నాగేంద్ర, చిట్వేలు మండలం రాజగుంట సర్పంచ్ నరసింహ , జిల్లా బిజెపి నాయకులు గోవర్ధన్ , చిన్న ఓ రం పాడు టిడిపి యువ నాయకులు గజేంద్రనాయుడు పెద్ద ఊరంపాడు మాజీ సర్పంచ్ లక్ష్మీనరసయ్య భారీ సంఖ్యలో రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్ డి ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram